# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

వరంగల్ సంపుటి : 2 సంచిక : 164 బుధవారం 17 - 07 - 2024 పేజీలు : 08 వెల : 5



**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
9493669669, 9391230209




## ప్రజలతో మమేకం కండి

- మానవీయ కోణంలో చర్య తీసుకోండి
- తెలంగాణ సంస్కృతిలో మీరూ భాగస్వామ్యం కండి
-ప్రజలకు కళ్లు చెవుల్లాగా మెదలండి
-క్షేత్రస్థాయి పర్యటనలతోనే సమస్యలకు పరిష్కారం
-కలెక్టర్ల సదస్సులో సిఎం రేంవత్ సూచన

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : ప్రభుత్వానికి కళ్లు, చెవులు మీరేనని కలెక్టర్లతో సిఎం రేవంత అన్నారు. కలెక్టర్లలో వివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చిన వారు ఉన్నారు కనుక ప్రజల మనసెరిగి ప్రవర్తించాలని అన్నారు. వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చొరవ తీసుకోవాలని అన్నారు. సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు లబ్ది చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. తెలంగాణ సంస్కృతిలో భాగస్వామ్యమైతేనే సరైన సేవలు అందించవచ్చన్నారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ప్రజల ఆలోచన ఏంటో తెలుసుకోండి. ఏసీ గదులకే పరిమితమైతే మీకు కూడా సంతృప్తి ఉండదు. డిసెంబర్ 24న కలెక్టర్లతో తొలిసారి భేటీ నిర్వహించాం. ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించి లబ్దిదారులను గుర్తించాలని ఆదేశించాం. ఎన్నికల కోడ్ ముగియగానే కలెక్టర్ల బదిలీలు నిర్వహించాం. కలెక్టర్లలో వివిధ రాష్ట్రాలనుంచి ఇక్కడికి వచ్చిన వారున్నారు. తెలంగాణ సంస్కృతిలో భాగస్వామ్యమైతేనే సరైన సేవలు అందించవచ్చు. తెలంగాణను మీ సొంత రాష్ట్రంగా భావించి పనిచేయాలి. ప్రజలకు లబ్ది చేకూరేలా మానవీయ

2 లో

### విద్యుత్ కమిషన్ విచారణ



## జడ్జిని మార్చండి

- రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం సూచన
- కెసిఆర్ పిటిషన్‌పై విచారణ

న్యూఢిల్లీ,తెలంగాణ ముచ్చట్లు :విద్యుత్ ఒప్పందాల్లో అవకతవకలకు సంబంధించిన ఆరోపణలపై విచారణ జరిపేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ జడ్జిని మార్చాలని సుప్రీం కోర్టు సూచించింది. కమిషన్‌ను రద్దు చేయాలంటూ మాజీ సీఎం కేసీఆర్ దాఖలు చేసిన పిటీషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ నరసింహారెడ్డిని మార్చాలని తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది. జస్టిస్ నరసింహారెడ్డి స్థానంలో ఎవరిని నియమిస్తారో చెప్పాలని ప్రభుత్వ తరపు న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీని సుప్రీంకోర్ట్ ధర్మాసనం కోరింది. మెరిట్స్‌పైన జస్టిస్ నరసింహారెడ్డి విలేకరుల సమావేశంలో తన అభిప్రాయాన్ని వెల్లడించడంతో ఆయనను కొనసాగించకూడదని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. కాగా విద్యుత్ కమిషన్ జడ్జిని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. మధ్యాహ్నం 2 గంటలకు కొత్త జడ్జి పేరును వెల్లడిస్తామన్న ప్రభుత్వ తరపు న్యాయవాది సింఘ్వీ

2 లో

### ములుగు జిల్లాలో

## భారీ వర్షం

### ఉప్పొంగి ప్రవహిస్తున్న జంపన్న వాగు

ములుగు,జూలై16 : రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు, కుంటలు జలకళలను సంతరించుకుంటున్నాయి. ములుగు జిల్లాలో కురుస్తున్న వర్షాలకు జంపన్న వాగు ఉప్పొంగి ప్రవహిస్తున్నది. జిల్లాలోని

2 లో

### 18న రైతుల కాతాల్లో

## రుణమాఫీ నగదు జమ

### రూ.6వేల కోట్లకు పైగా జమ కానున్నట్లు తుమ్మల వెల్లడి



హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్రంలో పంట రుణాల మాఫీకి సంబంధించి రైతుల ఖాతాల్లో ఈనెల 18న రూ.6వేల కోట్లకు పైగా జమ చేయనున్నట్టు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భూమి పాస్‌బుక్ ఆధారంగానే రుణమాఫీ చేస్తామని, కుటుంబ నిర్ధారణకే రేషన్ కార్డు ప్రామాణిక మని స్పష్టం చేశారు. అర్హులైతే రేషన్ కార్డు లేకున్నా రుణమాఫీ వర్తిస్తుందన్నారు. ఎమ్మెల్యేలు, ఐఏఎస్‌లు, ఉన్నతాధికారులకు రుణమాఫీ ఉండదని పేర్కొన్నారు. రాష్ట్రంలో 11.50లక్షల మంది రైతులు రూ.లక్ష వరకు రుణాలు తీసుకున్నారని తెలిపారు. దాదాపు 30లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసేందుకు రూ.31వేల కోట్లు అవసరమని మంత్రి వివరించారు. రాష్ట్రంలో పంట రుణాల మాఫీకి ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసిన విషయం తెలిసిందే. పథకం అమలు విధి విధానాలను వివరిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఒక రైతు కుటుంబానికి గరిష్ఠంగా రూ.2

2 లో

## గల్ఫ్ నుంచి వచ్చిన వారికి ఉపాధి

### సిఎం రేవంత్‌కు జీవన్ రెడ్డి లేఖ



జగిత్యాల,జూలై16 తెలంగాణ ముచ్చట్లు :గల్ఫ్ కార్మికులకు ప్రభుత్వం అండగా నిలవాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. కార్మికులు విదేశాల్లో మరణిస్తే రూ.5 లక్షలు ఆర్థిక సహాయం ఇవ్వాలని కోరారు. గల్ఫ్ నుంచి వచ్చినవారికి ఉపాధి పథకాల్లో ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ మేరకు సీఎం

2 లో

### వరంగల్ డిక్లరేషన్‌కు

## భిన్నంగా మార్గదర్శకాలు

### రుణమాఫీ నిబంధనలపై ఎంపి అరుణ మండిపాటు

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : రేవంత్ సర్కార్ విడుదల చేసిన రుణమాఫీ మార్గదర్శకాలపై పార్లమెంట్ సభ్యురాలు డీ.కే అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... రుణమాఫీ అమలులో కాంగ్రెస్ మరోసారి రైతులను మోసం చేసిందని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటలను మర్చిపోయి ఇప్పుడు షరతులు అంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ డిక్లరేషన్‌లో ఇలాంటి నిబంధనలు లేకుండా ఇస్తామన్నారని...



ఇప్పుడేమో రేషన్ కార్డు ఉంటేనే ఇస్తామంటూ లేనిపోని కండిషన్స్ అంటున్నారన్నారు. ఎన్నికలకు ముందు మోసపూరిత హామీలతో ఓట్లేయించుకున్నారని..

2 లో

## అంగన్‌వాడీలకు పదవీవిరమణ ప్రయోజనం

- టీచర్‌కు రెండు లక్షలు, సహాయకులకు రూ. లక్ష
- మంత్రి సీతక్క ప్రకటన

హైదరాబాద్, జూలై15 తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ ప్రభుత్వం అంగన్ టీచర్లు, హెల్పర్లకు గుడ్ న్యూస్ చెప్పింది. పదవీ విరమణ పొందే అంగన్వాడీ టీచర్‌కు రెండు లక్షలు, సహాయకులకు రూ. లక్ష చొప్పున రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని ప్రకటించింది. ఈ మేరకు రహమత్ నగర్‌లో జరిగిన అమ్మమాట - అంగన్ వాడీ బాట కార్యక్రమంలో మంత్రి సీతక్క ప్రకటించారు. రెండు మూడు రోజుల్లో జీవో ఇస్తామని చెప్పారు. అంగన్ వాడీ సిబ్బందికి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామన్నారు. జీవో 10 రద్దు చేయాలని,తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్ వాడీ టీచర్లు,హెల్పర్లు, గత కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. జూలై 15న సీఐటీయూ ఆధ్వర్యంలోరాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్‌ఎమ్మెల్యేల ముట్టడికి యత్నించారు అంగన్ వాడీలు. ఈ క్రమంలో ప్రభుత్వం నుంచి ప్రకటన రావడంతో అంగన్ వాడీలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## రేషన్ కార్డు లేకున్న ఆరోగ్యశ్రీ

- అందరికీ వర్తించేలా సవరణలు
- డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయండి
- అధికారులకు సిఎం రేవంత్ ఆదేశాలు

హైదరాబాద్, జూలై15 తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణలో అవసరం ఉన్న అందరికీ ఆరోగ్య శ్రీసేవలు అందేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేవలం రేషన్ కార్డు ఉన్న వాళ్లకే ఆరోగ్యశ్రీ సేవలు అందించొద్దని అందరికీ సేవలు అందుబాటులో ఉంచాలన్నారు. ఆరోగ్య శాఖపై సమీక్షలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తెలంగాణలో రేషన్ కార్డు లేకపోయినా సరే ఆరోగ్యశ్రీ సేవలు అందాలని ఆ దిశగా విధి విధానాలు రూపొందించాలని రేవంత్ రెడ్డి సూచించారు. రేషన్ కార్డుకు, ఆరోగ్యశ్రీ కార్డుకు లింకు పెట్టొద్దన్నారు. తెలంగాణలో అందరికీ ఆరోగ్యశ్రీ కార్డులను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రతీ

2 లో



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

బుధవారం 17 -07- 2024



# సంపాదకీయం

## సమస్యలపై నిలదీయాల్సిందే !

వచ్చే పార్లమెంట్ సమావేశాలు అందరికీ కీలకమే. బడ్జెట్ సమావేశాలు కావడంతో కేటాయింపులపై అన్ని రాష్ట్రాలు ఎదురుచూస్తున్నాయి. అలాగే వేతన జీవులు ఇన్‌కమ్ ట్యాక్స్ స్లాబుల కోసం ఎదురు చూస్తున్నారు. గత పదేళ్లుగా ఈ సమస్యను పక్కదారి పట్టించి నిర్మలా సీతారామన్ గారడీ విద్యను ప్రదర్శించారు. అలాగే జిఎస్టీ స్లాబులను తగ్గించాల్సి ఉంది. అనేక రకాలైన సరుకులపై ఇబ్బడిముబ్బడిగా జిఎస్టీ వేస్తున్నారు. హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ పథకాలపైనా ఇష్టారాజ్యంగా జిఎస్టీ వాయిస్తున్నారు. వ్యాపారులు జిఎస్టీ తదితర వెసలుబాటు కోసం చూస్తున్నారు. ఇవన్నీ కూడా చర్చించాలి. ఎంపిలు ఈ విషయాలను అవగాహన చేసుకుని, ప్రజలపై పడుతున్న భారాలపై పార్లమెంట్ వేదికగా చర్చ చేయాలి. ఇదే క్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాలు కూడా కేటాయింపుల కోసం ఎదురు చూస్తున్నాయి. విభజన సమస్యలపై ఉమ్మడిగా పోరాడాలన్న సంకల్పం ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య కనిపిస్తోంది. ఇటీవలే ఇరు రాష్ట్రాల సిఎంలు రేంవత్ రెడ్డి, చంద్రబాబులు కలిసి చర్చించుకున్నారు. అలాగే కేంద్రం కూడా అనేక విషయాల్లో హామీలను నెరవేర్చాల్సి ఉంది. నిజానికి చట్టబద్ధంగా రావాల్సిన అనేక అంశాల విషయంలో కలసి పోరాడాలన్న అభిప్రాయం గతంలో పాలించిన తెలుగు రాష్ట్రాల సిఎంలు ప్రకటించ లేదు. కేంద్రం కూడా ఇరు రాష్ట్రాలపై బెదిరింపు ధోరణిలో వ్యవహరిస్తూ వచ్చింది. కానీ ఇప్పుడలా చేయడానికి లేదు. సమస్యలను దాటవేయడం ఇక కుదరదు. పార్లమెంట్ సమావేశాలు జరుగబోతున్న క్రమంలో తాజాగా ఇప్పుడు ఇరు రాష్ట్రాల సిఎంలు సమస్యలపై ఉమ్మడి అవగాహనకు రావాలి. చట్టసభల్లో ప్రభుత్వాన్ని కలసికట్టుగా నిలదీసేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి. ముందుగా విభజన సమస్యలను గుర్తించి వాటిని పార్లమెంట్ ఉభయసభల్లో నిలదీయాలి. కేంద్రం సమస్యలను పరిష్కరించడం లేదన్న విషయాన్ని దేశం దృష్టికి తీసుకుని రావాలి. సమస్యలను గట్టిగా నిలదీయలేక పోవడంతో కేంద్రం కూడా ఇంతకాలం ఉదాసీనంగా ఉంటోంది. రాష్ట్రాలను ఉద్ధరించామన్న ధోరణిలో ఉంది. ఈ క్రమంలో కేంద్రం చూసీచూడ నట్టుగా వ్యవహరిస్తోంది. అంతేకాకుండా చట్టబద్ధంగా రావాల్సిన నిధులను కూడా ఉదారంగా ఇచ్చినట్లుగా ప్రకటించుకుంటోంది. అలాగే నిధుల విషయంలో నిక్కచ్చిగా ఉండాలి. కేంద్ర పథకాల నుంచి వచ్చిన డబ్బుల పైనా జవాబుదారీతనం చూపాలి. కేంద్రం ఏయే పథకాల కిద ఎంతెంత డబ్బులు ఇస్తూ వచ్చిందో తెలుగు రాష్ట్రాల సిఎంలు ప్రకటించాలి. ఈ క్రమంలో విభజన సమస్యల విషయంలో ఉమ్మడి పోరాటానికి సిద్ధంకావాలి. ముఖ్యంగా ఎపిలో ఎన్‌డిఎ కూటమి సర్కార్ ఉన్నందున స్నేహపూర్వక వాతావరణంలో అయినా కేంద్రంతో పోరాడాలి. అలాగే ఆర్థికరంగం దివాళా తీస్తున్నా నగదు బదిలీ పథకాలను ఎంతమాత్రం కొనసాగించడం సరికాదు. ఏపీ విభజన చట్టంలో ఇచ్చిన వెనుకబడ్డ ప్రాంతాల ప్రత్యేక ప్యాకేజీ, ఏపీ ఆర్థిక లోటు భర్తీ గురించి గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్మోహన్ రెడ్డి ఎక్కడా ప్రస్తావించ లేదు. ఆంధ్రుల హక్కుగా నిర్మాణం జరిగిన విశాఖ ఉక్కు ప్రైవేటీ కరణ నిలిపి వేతకు కూడా జగన్ ప్రభుత్వం కేంద్రాన్ని నిలదీయలేకయింది. ఈ క్రమంలో ప్రైవేటీకరణను ఆపేయడంతో పాటు, దానికి నిధులు కేటాయించి బలోపేతం చేయించే బాధ్యతను టిడిపి, బిజెపిలు ఉమ్మడిగా తీసుకోవాలి. ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి పెంచాలి. ఇంతకాలం విశాఖ ఉక్కు కార్మికులకు కేంద్రం భరోసా ఇవ్వలేకపోయింది. ఫలితంగా కార్మికులు ఆందోళన మార్గం వీడలేదు. విశాఖ ఉద్యమాన్ని రాజకీయకోణంలో కాకుండా కార్మికుల డిమాండ్లకు పరిష్కారం చూపే విధంగా నడచుకోవాలి. ప్రత్యేక హోదాను గత ప్రభుత్వం కేంద్రానికి తాకట్టు పెట్టింది. పోలవరం ప్రాజెక్టును అటకెక్కించారు. అదిగో... ఇదిగో అన్న ప్రాజెక్టు పనులను నత్తనడకలా చేశారు. భారీ వర్షాలు కురిసి నీరు వృధాగా పోతున్నా మరో రెండేళ్లలోను పోలవరం పూర్తి అవుతుందన్న నమ్మకం లేకుండా చేశారు. గతంలో 77 శాతం పూర్తి చేసిన పోలవరం పనులను ఐదేళ్ల పాలనలో మరో పది శాతం కూడా పూర్తి చేయలేక పోయారు. దీనిపై కేంద్రాన్ని నిలదీసే పరిస్థితి లేకుండా అధికశాతం లెక్కలు వేసి కేంద్రం మొండికేసేలా చేశారు. వివిధ అంశాలపై పార్లమెంటులో పోరాడాలని నిర్ణయించినందున, అందుకు సన్నద్ధంగా ఉండాలని లెఫ్ట్ తదితర పార్టీలో కోరుతున్నాయి. పోలవరం, విశాఖ ఉక్కు,రాజధానిపై స్పష్టమైన వైఖరితో ముందుకు సాగాల్సి ఉంది. ఐదేళ్లుగా రాజధాని లేని రాజ్యంగా ఎపి వెలుగొందుతోంది. మూడు రాజధానులు అంటూ ఆంధ్రుల రాజధాని అమరావతిని దేశ ప్రజల ముందు నవ్వులపాలు చేశారు. మొత్తంగా ఇరు రాష్ట్రాలకు సంబంధించి అనేక సమస్యలు ఇప్పుడు కేంద్రం ముందున్నాయి. బయ్యారం ఉక్కు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, భద్రాచలంలోని విలీన మండలాలు, నిధుల కేటాయింపు తదితర అంశాలన్నీ పరిష్కరించాల్సి ఉంది. అలాగే పోలవరం, అమరావతి, కడప ఉక్కు, భోగాపురం ఎయిర్‌పోర్టువంటివన్నీ త్వరగా పూర్తి చేసుకోవాల్సిం ఉంది. రోడ్ల విస్తరణ,ట్రిపుల్ ఆర్ రహదారి నిర్మాణం తదితర అంశాలపై స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ఈ క్రమంలో కేంద్రం కూడా ఉదారంగా వ్యవహరిం చాలి.

# కేంద్ర బడ్జెట్ కార్యక్రమాలు షురూ

## హల్వా తయారీలో పాల్గొన్న నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ,జూలై15 : ఏటా కేంద్ర బ్జడెట్ ప్రవేశపెట్టేందుకు ముందు జరిగే హల్వా వేడుక నేడు జరిగింది. కేంద్ర బడ్జెట్ 2024 రూపకల్పన ఆఖరు దశకు రావడంతో ఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లోని బడ్జెట్ ప్రెస్ వద్ద హల్వా వేడుకను ఆర్థిక మంత్రిత్వ శాఖ నిర్వహించింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో పాటు సహాయ మంత్రి పంకజ్ చౌధురి ఈ వేడుకలో పాల్గొన్నారు. కేంద్ర బ్జడెట్ 2024ను జూలై 23న ప్రవేశపెట్టనున్న సంగతి తెలిసిందే. గత మూడు కేంద్ర బడ్జెట్ ల తరహాలోనే ఈసారి ప్రవేశపెట్టబోతున్న మధ్యంతర బడ్జెట్ 2024ను కూడా పేపర్ లెస్ గానే ప్రవేశపెట్టనున్నారు. అన్ని రకాల బ్జడెట్ డాక్యుమెంట్లు, వార్షిక ఆర్థిక నివేదిక, డిమాండ్ గ్రాంట్స్, ÷నాన్స్ బిల్స్ వంటి అన్ని 'యూనియన్ బ్జడెట్ మొబైల్ యాప్'లో చాలా సులభంగా వీక్షించేందుకు అవకాశం ఉంటుంది. సాధారణ ప్రజలకు కూడా ఈ యాప్ ద్వారా బ్జడెట్ చూసే వీలుంటుంది. ఇంగ్లీష్, హిందీలో ఉన్న ఈ యాప్‌ను ఆండ్రాయిడ్, ఐఓఎస్ ఫోన్లలో డౌన్ లోడ్ చేసుకోవచ్చు. వెబ్ పోర్టల్ నుంచి కూడా యాప్ డౌన్ లోడ్ చేసుకునే వీలుంది. పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం ముగిసిన తర్వాత అన్ని రకాల బ్జడెట్ డాక్యుమెంట్లు ఈ యాప్‌లో అందుబాటులో ఉంటాయి.

# రేషన్ కార్డు లేకున్న ఆరోగ్యశ్రీ

ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని... ఆర్ఎంపీ, పీఎంపీలకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వాలని కూడా సూచించారు. దీనిపై అధ్యయనం చేసి కొత్త జీవో విడుదల చేయాలన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు సీఎం. రూరల్ ఏరియాలో పనిచేసే వైద్యులకు పారితోషకం ఎక్కువ అందించి ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని కూడా చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతీ బెడ్‌కు ఒక సీరియల్ నెంబర్ ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో సరైన వైద్య సదుపాయం అందేలా కలెక్టర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి ఆదేశించారు. హాస్పిటల్స్ మెయింటెనెన్స్ కోసం ప్రత్యేక వ్యవస్థ ఉండేలా చూడాలన్నారు. ఇదిలావుంటే ఆరోగ్య శ్రీకి రేషన్ కార్డుతో పని లేకుండా చేసిన సీఎం మిగతా వాటికి కూడా ఇదే సూత్రం వర్తింపజేయాలని మాజీ మంత్రి హరీష్‌రావు డిమాండ్ చేశారు. ముఖ్యంగా రైతు రుణమాఫీకి కూడా రేషన్ కార్డు ఇతర పత్రాలు లేకుండానే ఇవ్వాలని సూచించారు. రేషన్ కార్డు నిబంధన ఎత్తివేయాలని అన్నారు. రేషన్ కార్డుకు ఆరోగ్య శ్రీ లింకు పెట్టవద్దని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఇచ్చిన ఆదేశాలను స్వాగతిస్తున్నాం. ఇదే సూత్రాన్ని రైతు రుణమాఫీకి వర్తింపజేయాలనీ రేషన్ కార్డు నిబంధన ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నా.

# విద్యుత్ కమిషన్ విచారణ జడ్జిని మార్చండి

సుప్రీంకోర్టుకు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌ను రద్దు చేయాలంటూ మాజీ సీఎం కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్ట్ చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ విచారణ జరిపారు. కేసీఆర్ తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. విద్యుత్ విచారణ కమిషన్ నియామకంలో పరిధిని అతిక్రమించారని, ట్రిబ్యునల్స్ ఉండగా, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై ఎలా న్యాయ విచారణ ఎలా వేస్తారని రోహత్గి వాదనలు వినిపించారు. కొత్త రాష్ట్రం ఏర్పడిన నేపథ్యంలో విద్యుత్ సంక్షోభం నేపథ్యంలో విద్యుత్ కొనుగోలు చేశామని, మార్కెట్ రేట్ కంటే తక్కువగా యూనిట్ రూ.3.90లకు మాత్రమే కొనుగోలు చేశారని చెప్పారు. 'నేను మాజీ ముఖ్యమంత్రిని. ఇప్పుడున్న సీఎం ఈ అంశంపై అనేక సార్లు ఆర్‌టీఐ వేశారు. ఇది కక్ష సాధింపు చర్య. విచారణకు ముందే దోషిగా తేలుస్తున్నారు. కమిషన్ ఛైర్మన్ మీడియా సమావేశం పెట్టి మరీ చెప్తున్నారు. రాజకీయ దురుద్దేశ్యంతో చేస్తున్నారు' అని చెబుతున్న కేసీఆర్ వాదనలను ముకుల్ రోహత్గీ వినిపించారు

# ప్రజలతో మమేకం కండి

కోణంలో నిర్ణయాలు ఉండాలి. ప్రజలు ఎప్పుడూ గుర్తుపెట్టుకునేలా పనిచేయాలని రేవంత్ అన్నారు. ఈ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించనున్నారు. 9 కీలక అంశాలతో ప్రభుత్వం ఎజెండా రూపొందించింది. ప్రజాపాలన, ధరణి, వ్యవసాయం – కాలానుగుణ పరిస్థితులు, ఆరోగ్యం – సీజనల్ వ్యాధులు, వన మహోత్సవం, మహిళా శక్తి, విద్య, శాంతి భద్రతలు – ఇతర భద్రతాపరమైన అంశాలు, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారం తదితర అంశాలను అందులో ఉన్నాయి. ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు.. పలు ముఖ్యమైన అంశాలపై అధికారులు వ్యవహరించాల్సిన తీరుపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. ప్రజాపాలన ద్వారా దరఖాస్తులు స్వీకరించి నిజమైన లబ్దిదారులను గుర్తించాలని ఆ సమావేశంలో ఆదేశించామని తెలిపారు. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో మీ నిర్ణయాలు ఉండాలి. ఒక శంకరన్, ఒక శ్రీధరన్‌లా సామాన్య ప్రజలు ఎప్పుడూ గుర్తు పెట్టుకునేలా మీరు పనిచేయాలి. క్షేత్ర స్థాయిలో ప్రజల ఆలోచన ఏంటో తెలుసుకోండి.. మీ ప్రతీ చర్య ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజలకు తెలిసేలా ఉండాలి. ఈ ప్రజా ప్రభుత్వంలో పారదర్శక ప్రజాహిత పాలన అందించాలి. సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మీపైనే ఉంది. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే' అని సీఎం స్పష్టం చేశారు. ప్రతీ పేద విద్యార్థి కోసం ప్రభుత్వం ప్రతీ నెలా రూ.85వేలు ఖర్చు పెడుతోందన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యా వ్యవస్థ అత్యంత కీలకమన్నారు. విద్యావ్యవస్థ దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ స్కూళ్లు, ప్రభుత్వ ఆసుపత్రులను పర్యవేక్షించాల్సిన బాధ్యత కలెక్టర్లు తీసుకోవాలన్నారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు బదిలీ అయితే.. విద్యార్థులు సొంత కుటుంబ సభ్యుడిలా స్పందించారని... అలాగే

కలెక్టర్లు బదిలీ అయినా ప్రజల నుంచి అలాంటి స్పందన వచ్చేలా పనితనం ఉండాలని తెలిపారు. ప్రజావాణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఆరు గ్యారంటీలను పారదర్శకంగా అమలు చేసే బాధ్యత కలెక్టర్లపైనే ఉందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజలకు విశ్వాసం కల్పించాలని కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, సిఎస్ శాంతి కుమారి, వివిధ జిల్లాల కలక్టర్లు,ఎస్పీలు, ఇతర ఉన్నతస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమాలు



గుడివాడ,తెలంగాణ ముచ్చట్లు : శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కుంభం మోహన రావు రత్న మాణిక్యం దంపతుల మనవరాలు మారినేని సత్యనారాయణ ప్రసన్న దంపతుల కుమార్తె ఐరా మొదటి పుట్టినరోజు సందర్భంగా స్థానిక శాంతి వృద్ధాశ్రమం మరియు కరుణపీఠం వృద్ధాశ్రమం లో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, జాజుల తాతారావు విచ్చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, కుడకా పార్వతీశ్వరావు, కుంభం నాగమణి, కంతేటి హరి బాబు పాల్గొన్నారు.

# గల్ఫ్ నుంచి వచ్చిన వారికి ఉపాధి

రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రానికి చెందిన దాదాపు 15 లక్షల మంది గల్ఫ్‌లో ఉపాది పొందుతున్నారని అందులో పేర్కొన్నారు. ఒక్కొక్కరు ప్రతి నెలా రూ.పది వేలు స్వరాష్ట్రానికి పంపుతారనుకున్నా నెలకు రూ.1500 కోట్లు విదేశీ మారకద్రవ్యం రాష్ట్రానికి, దేశానికి వస్తుందన్నారు. అదే ఏడాదికి అయితే రూ.18 వేల కోట్లు విదేశీ మారకద్రవ్యం సమకూరుతుందని చెప్పారు. కేరళ ప్రభుత్వం మాదిరిగా గల్ఫ్ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. తన వినతులను పరిశీలించి సానుకూలంగా స్పందిస్తారని ఆశిస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. లేఖ కాపీలను ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కతోపాటు మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి పంపించారు.

# వరంగల్ డిక్లరేషన్‌కు భిన్నంగా మార్గదర్శకాలు

ఇప్పుడు అమలు చేయమంటే మార్గదర్శకాల పేరుతో మమ అనిపించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి షరతులు ఉండవు అని ఆనాడు చెప్పనోళ్లు ఇప్పుడు అమలు చేయమంటే జిల్లాలు తిరిగి సూచనలు తీసుకుంటున్నారన్నారు. వరంగల్ డిక్లరేషన్ ఇచ్చినప్పుడు ఇలానే జిల్లాల వారీగా ఎందుకు ప్రజల సలహాలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఆగస్టు 15 వరకు టైం తీసుకున్నారని... ఆరు గ్యారంటీలు అంటూ ఇప్పటికే ప్రజలను కాంగ్రెస్ నిండా ముంచిందన్నారు. ఏ ఒక్క హామీ కూడా ఇప్పటి వరకు పూర్తిగా అమలు చేయలేదని అన్నారు. ఒక్క ఆర్టీసీ బస్‌లో ఫ్రీ ప్రయాణం అంటున్నప్పటికి.. ఆ ఫ్రీ బస్‌తో కూడా మహిళలు హ్యాపీగా లేరన్నారు. ఇప్పటి వరకు రూ. 4000 పెన్షన్ ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ మాటల గారడీ చేస్తోంది తప్పితే.. రేవంత్ సర్కారు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందంటూ వ్యాఖ్యలు చేశారు. ఆరోజు బీజేపీ స్పష్టంగా ఇదే విషయాన్నీ చెప్పినా నమ్మలేదన్నారు. కాంగ్రెస్ ప్రభిత్వానికి చిత్తశుద్ధి ఉంటే.. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పుర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేసే వరకు కాంగ్రెస్‌ను వదిలే ప్రసక్తే లేదని అన్నారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేసే వరకు రైతుల తరపున బీజేపీ పోరాడుతుందని.. అప్పటి వరకు రేవంత్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఎంపీ డీకే అరుణ స్పష్టం చేశారు.

# ములుగు జిల్లాలోభారీ వర్షం

ఏటూరు నాగారం మండలంలోని దొడ్ల, మల్యాల గ్రామాల మధ్యన జంపన్న వాగు పొంగి ప్రవహిస్తున్నది. బ్రిడ్జి దాటేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాగా, నిర్మల్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో స్వర్ణ ప్రాజెక్టుకు భారీగా వరద వచ్చి చేరుతున్నది. భారీ వర్షాల దృష్ట్యా ప్రాజెక్ట్ గేట్లు తెరిచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రాజెక్ట్ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. వర్షాలు కురిసే సమయంలో చెట్ల కింద ఉండొద్దన్నారు. అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్లొద్దని హెచ్చరించారు.

# 18న రైతుల కాతాల్లో రుణమాఫీ నగదు జమ

లక్షల వరకు రుణాలను మాఫీ చేయనుంది. రైతు కుటుంబం గుర్తింపునకు తెల్లరేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోనున్నట్లు ప్రకటించింది. అన్ని షెడ్యూల్డు, వాణిజ్య, ప్రాంతీయ గ్రామీణ, జిల్లా సహకార బ్యాంకుల నుంచి 2018డిసెంబరు12నుంచి మంజూరైన, రెన్యువలైన రుణాలకు, 2023 డిసెంబరు 9వరకు బకాయి ఉన్న పంట రుణాలకు, స్వల్పకాలిక రుణాలకు ఇది వర్తిస్తుందని... రుణాల అసలు, దానికి వర్తించే వడ్డీని కలిపి రూ.2 లక్షలు మాఫీ అవుతాయని ప్రభుత్వం తెలిపింది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU



# త్యాగానికి ప్రతీక మొహరం

## ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** త్యాగానికి ప్రతీక మొహర్రం అని మాజీ బిఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. మొహర్రం పండుగ త్యాగం, స్ఫూర్తికి ప్రతీక అని, విశ్వాసం, నమ్మకం కోసం మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానానికి మొహర్రం ప్రతీకగా నిలిచిందంటూ ఆయన పేర్కొన్నారు. మానవజాతిలో త్యాగం ఎంతో గొప్పదని, మంచితనం, త్యాగాన్ని గుర్తు చేసుకోవడమే ఈ వేడుకకు నిజమైన అర్థమని అన్నారు. త్యాగం, శాంతి, న్యాయం వంటి ఆదర్శాలు మనలో ఎప్పటికీ స్ఫూర్తి నింపుతాయని నామ తెలిపారు.

**ఏకదశి పండుగ శుభాకాంక్షలు**

**ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు**

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు మాజీ ఎంపీ నామ తొలి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఏడాది పొడవునా తెలంగాణ ప్రజల జీవితాల్లో ఆనందాలు నింపే పండుగలకు తొలి ఏకాదశి ఆది పండుగ అని నామ అన్నారు. జిల్లా ప్రజలకు శుభాలను, ఆయురారోగ్యాలను అందించాలనినామప్రార్థించారు.జిల్లా ప్రజలకుశుభాలను, ఆయురారోగ్యాలనుఅందించాలనినామ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లుపేర్కోన్నారు.

# అమ్మ మాట - అంగన్వాడి బాట

## - విజయవంతంగా రెండవ రోజు ర్యాలీ

## - కాశగూడెం అంగన్వాడి టీచర్ ఏ రాజమణి



**ధర్మసాగర్: తెలంగాణ ముచ్చట్లు :** ధర్మసాగర్ మండల కేంద్రంలోని కాశగూడెం గ్రామంలో అంగన్వాడీ టీచర్ ఏ రాజమణి ఆధ్వర్యంలో అమ్మ మాట - అంగన్వాడి బాట రెండవ రోజు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ ఏ రాజమణి మాట్లాడుతూ.. రెండున్నర సంవత్సరములు దాటిన ప్రతి బాల బాలికలను అంగన్వాడి కేంద్రంలో చేర్చాలని తల్లిదండ్రులకు తెలిపారు. స్కూల్ హెచ్ఎం సమ్మయ్య స్కూల్ టీచర్స్ ఎస్ కుమారస్వామి, సధానందం , ఆశా వర్కర్ పి సుశీల, మహిళా సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువతి యువకులు, గ్రామస్తులు, స్కూల్ పిల్లలు, తదితరులు రెండవ రోజు ర్యాలీలో పాల్గొన్నారు.



# సుప్రీం కోర్టుకు ఇద్దరు న్యాయమూర్తులు

న్యూఢిల్లీ,జూలై15 :సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా కోటీశ్వర్ సింగ్, ఆర్.మహాదేవన్‌ల నియామకాన్ని కేంద్రం ప్రకటించింది. జస్టిస్ కోటీశ్వర్ సింగ్ జమ్మూకశ్మీర్, లడఖ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తుండగా, ఆర్. మహాదేవన్ మద్రాస్ హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్నారు. సింగ్ గత ఫిబ్రవరిలో ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆయన ఫిబ్రవరి 15,2023న ప్రమాణ స్వీకారం చేశారు. ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయిన మొదటి వ్యక్తి ఆయన. జస్టిస్ ఆర్. మహాదేవన్ మద్రాసు హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి, వెనుకబడిన తరగతికి చెందినవారు. మద్రాసు లా కాలేజీలో లా డిగ్రీ పూర్తి చేసి 1989లో లాయర్‌గా ప్రాక్టీస్ చేయడం ప్రారంభించారు. 25 సంవత్సరాలు, ఆయన పరోక్ష పన్నులు, కస్టమ్స్,సెంట్రల్ ఎక్సైజ్ విషయాలపై దృష్టి సారించి సివిల్, క్రిమినల్ , రిట్ కేసులలో నైపుణ్యం సాధించారు. 2013లో మద్రాసు హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

# ఇద్దరు బైకు దొంగల అరెస్ట్



**కాజిపేట్ తెలంగాణ ముచ్చట్లు:** నగర పరిధిలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను మడికొండ పోలీసులు అదుపులోకి తీసుకొని వారి నుండి పది ద్విచక్ర వాహనాలను స్వాధీన పరుచుకున్నట్లు బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్స్పెక్టర్ డి ప్రతాప్ వెల్లడించాడు. పోలీసులు తెలిపిన నిందితుల వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పూరిమడుగు గ్రామానికి చెందిన సంపంగి రమేష్, వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామానికి చెందిన వాంకుడోన్ రాకేష్ జరసాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. ప్రధాన నిందితుడైన సంపంగి రమేష్ డ్రైవర్ పనిచేస్తూ వచ్చిన ఆదాయంతో జలసాలు చేసేవాడని జరసాలకు తన ఆదాయం సరిపోకపోవడంతో నిందితుడు సులభముగా డబ్బు సంపాదించుకోవాలని అనుకున్నాడు. ఇందు కోసం నిందితుడు ద్విచక్ర వాహనాల చోరీకి అలవాటు పడ్డాడని పోలీసులు తెలిపారు. ఇందులో భాగంగా నిందితుడు గతంలో జగిత్యాల, కరీంనగర్, అదిలాబాద్ జిల్లాలలో పలుమార్లు చోరీలకు పాల్పడడంతో పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగిందని వారు తెలిపారు. నిందితుడు జైలు నుండి విడుదలైన తర్వాత తనలో మార్పు రాకపోగా పలుమార్లు చోరీలకు పాల్పడుతూ హైదరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో తో పాటు మడికొండ, ఇంతేజార్ గంజ్ ప్రాంతాలలో వాహనాల చోరీకి పాల్పడ్డాడు. రమేష్ చోరీ చేసిన వాహనాలను మరో నిందితుడు రాకేష్ విక్రయించేవాడు ఈ చోరీలపై అప్రమత్తమైన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వద్ద ఉన్న పరిజ్ఞానంతో నిందితుడిని గుర్తించిన పోలీసులు మడికొండ సెంటర్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టగా నిందితుడు రమేష్ వాహనంపై వస్తుండగా పోలీసులు అనుమానంతో వాహనం ఆపి తనిఖీ చేయగా వాహనంకు సంబంధించి కాగితాలు లేకపోవడం నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడు పాల్పడిన నేరాలను అంగీకరించారని వారు తెలిపారు నిందితుడు రమేష్ ఇచ్చిన సమాచారంతో మరో నిందితుడు రాకేష్ ను అదుపులోకి తీసుకొని అతని ఇంటి నుండి 9 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన మడికొండ ఎస్సైలు జె రాజబాబు, దివ్య, ఏ ఏ ఓ సల్మాన్ భాష, హెచ్ సి రామచంద్ర, రామ నాదం , జంపయ్య, ఏ ఎస్ ఐ రమేష్ ,కానిస్టేబుల్ రవి, నాగేశ్వర్ ఐటి కోర్ కానిస్టేబుల్ నగేష్, ప్రవీణ్ లను ఇన్స్పెక్టర్ ప్రతాప్ అభినందించారు.

# కష్ట పడితే పదవులు వాటంతటవే వస్తాయి

## - జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

## - రాయలకు ఘనంగా సన్మానం




**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** కష్ట పడితే పదవులు వాటంతట అవే వస్తాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు పదవీ బాధ్యతలు స్వీకరించి తొలిసారి జిల్లాకు విచ్చేసిన సందర్భంగా మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో డిసిసి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ... పార్టీ కోసం కష్ట పడే వారిని అధిష్టానం ఎప్పుడు గుర్తు పెట్టుకుంటుందని తెలిపారు.పాలేరు నియోజకవర్గంలో రాయల నాగేశ్వర్ రావు పార్టీ ని చెక్కు చెదరకుండా కాపాడుకుంటూ వచ్చారని, కార్యకర్తలకు అండగా ఉంటూ నిత్యం ప్రజా సమస్యలపై తనదైన రీతిలో అప్పటి పాలక పక్షంపై పోరాటం చేశారని గుర్తు చేశారు. ఎన్నో అవమానాలు ఎదుర్కొంటూ పార్టీ కట్టుబాటులను గౌరవిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేశారని తెలియజేశారు. రాయల భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ...కష్ట పడే మనస్తత్వం ఉన్న వ్యక్తి రాయల నాగేశ్వర్ రావు అని అలాంటి వ్యక్తిని గుర్తించి కాంగ్రెస్ అధిష్టానం ప్రభుత్వంలో పదవి ఇవ్వడం శుభపరిణామం అని అన్నారు. మున్ముందు మరెన్నో పదవులు అలంకరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి పదవీ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కి కృతజ్ఞతలు తెలియజేశారు. అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాలను ఏకీభవిస్తూ, తనకు అప్పగించిన పదవిలో నిబద్ధతతో నడుచుకుంటూ అందరి మన్నలను పొందుతానని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజి ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఎం డి జావేద్,నాగండ్ల దీపక్ చౌదరి,పి సి సి సభ్యులు వడ్డే నారాయణ, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా, ఐ వాంట్ ఐ ఎన్ టి యు సి, కిసాన్, సేవాదళ్, ఎస్సీ,మైనారిటీ సెల్ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, కొత్తా సీతారాములు, మొక్కా శేఖర్ గౌడ్, ఏస్ డి గౌస్,బొడ్డు బొందయ్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, రాష్ట్ర కిసాన్, ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, వడ్డేబోయిన నరసింహరావు,కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్, నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, మందపల్లి నాగమణి, ఉన్నం రాజశేఖర్ వివిధ మండలాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఆదాయ పన్ను ఎగవేతదారులపై చర్యలు ఉంటాయి

## -ఖమ్మం ఆదాయపన్ను అధికారి ఉమామహేశ్వర్

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఆదాయ పన్ను ఎగవేతదారులపై చర్యలుంటాయని ఖమ్మం ఆదాయపన్ను అధికారి ఉమామహేశ్వర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీడీవో లకు ఆదాయపన్ను రిటర్న్ దాఖలుపై ఆదాయపన్ను అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదాయపన్ను అధికారి మాట్లాడుతూ, ప్రభుత్వానికి ఆదాయపన్ను ముఖ్య ఆదాయ వనరులని, ఆదాయపన్ను క్రింద వసూలయ్యే ప్రతి పైసా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కొరకు ఖర్చువుతుందన్నారు. త్రైమాసిక టీడీఎస్ దాఖలు తప్పనిసరి అని ఆయన అన్నారు. వేతన ఆదాయం కొరకు ఫారం 24క్యూ, వేతనేతర ఆదాయం కొరకు ఫారం 26క్యూ లో టీడీఎస్ లు సమర్పించాలన్నారు. డీడీవోలు క్రిడెన్షియల్ ను రహస్యంగా ఉంచాలని, ఎవ్వరికీ షేర్ చేయవద్దని ఆయన తెలిపారు. బోగస్ పత్రాలతో ఆదాయపన్ను ఎగవేతదారులపై ప్రాసిక్యూషన్ తో పాటు, పెనాల్టీ అధిక మొత్తంలో ఉంటుందని, కఠిన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. ఆదాయపన్ను రిటర్న్ ఫారం 16 ను జూన్ 15 లోగా అందజేయాలన్నారు. కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా డీడీవోలకు ఆదాయపన్ను కు సంబంధించి రిటర్న్, త్రైమాసిక, వార్షిక రిటర్న్ ఎప్పుడు సమర్పించాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆదాయ పన్ను అధికారి చైతన్య, వివిధ శాఖల డీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటాం

## -జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** మంగళవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. ఎల్. భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం 1994 ఆక్ట్ పీ.సీ .అండ్. పి. ఎన్ డి. టి. సంబంధించి అడ్వైజరీ కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది, ఈ మీటింగ్ లో కమిటీ వారు కొన్ని ముఖ్య నిర్ణయాలు తీసుకోవడం జరిగింది ,ఎవరైనా ఈ యొక్క యాక్ట్ ను అతిక్రమించి లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు, అదేవిధంగా సరైన కారణం లేకుండా అబార్షన్ నిర్వహిస్తే వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని, కమిటీ నిర్ణయించింది, ఎవర్కైనా పర్మిషన్ ఇస్తే అన్ని రకాల ధ్రువపత్రాలు సమర్పిస్తేనే వారికి పర్మిషన్ ఇవ్వాలని నిర్ణయించారు .దీనిపై ప్రజలకు అవగాహన కల్పించుట కొరకు ఐ.యి. సి మెటీరియల్ ప్రింట్ చేసి పంపిణీ చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో పి. ఓ. ఎం. సి .హెచ్. డాక్టర్. చైతన్య , డాక్టర్. అనూష, పార్వతి అడ్వకేట్ ,డాక్టర్ కోరా శ్రీ యాదవ్,ఎండి అజ్గర్ హుస్సేన్ డిపిఆర్ఓ,ఎం.డి, ఫైయాస్ మోహిద్దీన్ డిప్యూటీ, డెమో, పి శ్రీనివాసరావు డి.పి ఎం . ఓ,టి. విజయ్ కుమార్ హెచ్ ఇ , పి. బేబీ హెచ్. ఈ ,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# అన్నదాతలకు అండగా రైతు రుణమాఫీ పథకం

## - సిఎం రేవంత్ రెడ్డి ట్వీట్..

## - విధివిధానాలపై విపక్షాల అభ్యంతరం

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : అన్నదాతలకు అండగా నిలిచేది రైతు రుణమాఫీ పథకం అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ మేరకు రైతు రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. ప్రజాప్రభుత్వ నిర్ణయాల్లో రైతుసంక్షేం ఉంటుందన్నారు. ఎంతకష్టమైనా.. ఏక కాలంలో రైతు రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ దేనన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి పంద్రాగస్టులోపు రూ. 2లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామన్నారు. 2 లక్షల రైతు రుణమాఫీపై జూలై 15న తెలంగాణ ప్రభుత్వం విధివిధానాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. రూ.2 లక్షలలోపు పంట రుణాల మాఫీకి కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకోవాలని రాష్ట్ర? సర్కారు నిర్ణయించింది. అర్హుల గుర్తింపునకు రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటామని క్లారిటీ ఇచ్చింది. ఆగస్టు 15లోగా పంట రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ సర్కారు.. ఇందుకు సంబంధించిన గైడ్‌లైన్స్‌ను అధికారికంగా విడుదల చేసింది. దీని ప్రకారం.. ఒక కుటుంబానికి గరిష్టంగా రూ.2లక్షల దాకా క్రాప్‌లోన్లు మాఫీ చేస్తారు. ముందుగా చెప్పినట్టు 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 మధ్య రైతులు తీసుకున్న స్వల్పకాలిక పంట రుణాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటారు. తాజా మార్గదర్శకాల ప్రకారం.. రాష్ట్రంలో ఉన్న రైతుల్లో అర్హులను ఎంపిక చేసే పక్రియ త్వరలోనే ప్రారంభిస్తారు. ముందుగా షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకులకు గైడ్‌లైన్స్ చేరవేసి, ఆ ప్రకారం అర్హుల జాబితాలు సేకరిస్తారు. రూ.2 లక్షలకు మించి క్రాప్‌లోన్లు (అసలు, వడ్డీతో కలిపి) ఉన్న కుటుంబాలు ముందుగా బ్యాంకులకు బ్యాలెన్స్ అమౌంట్ కట్టాలి. ఆ తర్వాత మిగిలిన రూ.2 లక్షలను సర్కారు చెల్లిస్తుంది. అయితే తెలంగాణలో రుణ మాఫీపై రాజకీయ రణరంగం సృష్టిస్తోంది. రుణమాఫీకి రేషన్ కార్డును ప్రాతిపధికగా చేసుకోవడంపై విపక్షాలు దుమ్మెత్తి పోస్తున్నాయి. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ నమ్మకద్రోహంగా ఆరోపిస్తున్నాయి. భేషరతుగా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. లబ్దిదారుల సంఖ్యను తగ్గించుకునేందుకే ప్గవర్నమెంట్ ప్రయత్నిస్తుంది తప్ప ప్రజలకు మేలు చేయాలనే ఆలోచన లేదని మండిపడుతున్నాయి. రైతులందరికీ మాఫీ చేయాల్సిన ప్రభుత్వం వడపోతకు ఎక్కువ ప్రధాన్యాత ఇచ్చిందన్నారు మాజీ మంత్రి హరీష్‌రావు. 2018 డిసెంబర్12 కంటే ముందు ఉన్న వారి రుణాలు ఎందుకు మాఫీ చేయడం లేదని ప్రశ్నించారు. రైతులకు రుణభారం తగ్గిస్తుందని అనుకుంటే... ప్రభుత్వం తన భారాన్ని దించుకునే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. రేషన్ కార్డు, ప్రామాణికం అంటేనే లక్షల మంది రైతుల ఆశలపై నీళ్లు చల్లినట్టు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ల్గ÷తులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో స్పష్టమైన హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మాయమాటలతో మభ్యపెడుతోందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు . రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల రూపాయలు రుణాలు తీసుకున్న వారి జాబితాను వెంటనే రిలీజ్ చేయాలని మార్గదర్శకాలను కూడా సవరించాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డు లేని వాళ్లు, పింక్ కార్డు ఉన్న వారి పరిస్థితి ఏంటని నిలదీశారు. లాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేసింది బీజేపీ. ఆ పార్టీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ... అందరికీ రుణమాఫీ ఇవ్వలేక ప్రభుత్వం కొత్త కథలు చెబుతోందని మండిపడ్డారు. ఎన్నికల టైంలో హామీ ఇచ్చినప్పుడు ఇలాంటి షరతులు గురించి ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని ప్రభుత్వం ఇప్పుడు అదే రేషన్ కార్డును ప్రామాణికంగా ఎలా తీసుకుటుందని నిలదీశారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రైతుల్లో ఆగ్రహం వ్యక్తమవుతుందని రాజకీయ, ఆర్థిక రంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. పీఎం కిసాన్ డేటాకు జోడిస్తే చాలా మంది నష్టపోతారని చెబుతున్నారు. రేషన్ కార్డుతో ముడిపెట్టడమే కాకుండా స్వల్ప కాలిక పంట రుణాలకే మాఫీ వర్తిస్తుందని చెప్పడం కూడా ప్రభుత్వానికి ఎదురు దెబ్బే అంటున్నారు. ఇప్పటికే నిరుద్యోగ యువత నిరసనలు చేస్తున్నారని ఇప్పుడు రైతులు కూడా రోడ్లపైకి వచ్చే అవకాశం ఉందంటున్నారు.

# డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు

## - పోలీస్, ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలి

## - కలెక్టర్ల సదస్సులో సిఎం రేవంత్ కఠిన ఆదేశాలు



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : డ్రగ్స్ నియంత్రణపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. డ్రగ్స్ నియంత్రణ పైన పోలీస్, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డ్రగ్స్ విక్రయిస్తున్న విదేశీయులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హైదరాబాద్ నగర శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలెక్టర్లు,ఎస్పీలో సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. మానవ అక్రమ రవాణా నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో పీస్ కమిటీలను పునరుద్ధరించాలని చెప్పారు. బాధితుల పట్ల ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలి.. క్రిమినల్స్‌తో కాదని స్పష్టం చేశారు. డ్రంకన్ డ్రైవ్ తో పాటు డ్రైవ్ ఆన్ డ్రగ్స్ కూడా ఉండాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో రాత్రి పూట ఫుడ్ కోర్ట్‌ల విషయంలో ఇబ్బంది రానివ్వొద్దని సూచించారు. నకిలీ విత్తనాలు తయారు చేసే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా ప్రజా ప్రతినిధులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎవరో చెబితే కలెక్టర్లు,ఎస్పీలకు పోస్టింగ్‌లు ఇవ్వలేదని, సమర్థత ఆధారంగా నిర్ణయం తీసుకున్నామని తేల్చిచెప్పారు. కలెక్టర్లు తప్పని సరిగా క్షేత్రస్థాయి పర్యటనలు చేయాల్సిందేనని హుంకుం జారీ చేశారు. డీజీపీ నుంచి కానిస్టేబుల్ వరకు ఫిజికల్ పోలీసింగ్ నిర్వహించాలని సూచించారు. రైతు రుణమాఫీ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని వివరించారు. రుణమాఫీ అమలుపైన కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని చెప్పారు. నిర్లక్ష్యం కారణంగా ఏ ఒక్క రైతుకు నష్టం జరగొద్దని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

# హైదరాబాద్‌కు భారీ వర్ష సూచన

## అప్రమత్తంగా ఉండాలని సిఎం రేవంత్ ఆదేశాలు

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : హైదరాబాద్‌లో భారీ వర్ష సూచనలపై ప్రభుత్వం హైఅలెర్ట్ ప్రకటించింది. హైదరాబాద్‌లో ఈ సాయంత్రం నుంచి భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, వాటర్ వర్క్స్, డీఆర్‌ఎఫ్ , ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు, ఇతర విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురిస్తే లోతట్టు ప్రాంతాల్లో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. భారీ వర్షం కురిసినప్పుడు నీళ్ళు నిల్వ ఉండే 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద జీహెచ్‌ఎంసీ సిబ్బంది ఉండి నీళ్ళు వెంటనే వెళ్లేలా చర్యలు తీసుకోవాలని పొన్నం సూచించారు. తం వర్షం కారణంగా ఇబ్బంది పడిన ప్రాంతాల్లోని ప్రజలు ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. వర్షం కురిసిన సమయంలో లోతట్టు ప్రాంతాల వారిని అప్రమత్తం చేయాలని పొన్నం తెలిపారు. పాత భవనాల వద్ద ఉన్నవారిని ఖాళీ చేయించాలని సూచించారు. గతంలో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. వర్షాలు కురిసినపుడు విద్యుత్ స్తంభాల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండేలా విద్యుత్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పోలీస్, జీహెచ్‌ఎంసీ , హెచ్‌ఎండీఏ వివిధ విభాగాల అధికారులు ప్రజలు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పని చేయాలని పొన్నం సూచించారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యం

## పోలీస్ అధికారులకు డిజిపి జితేందర్ ఆదేశం

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందించిన దరఖాస్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని డీజీపీ జితేందర్ పోలీసులను ఆదేశించారు. పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలతో మంగళవారం కార్యాలయంలో డీజీపీ సమావేశమయ్యారు. ఆయా జిల్లాలు, కమిషనరేట్‌లకు పంపిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఈ సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించడంతో ప్రజలు సంతృప్తి చెందుతారన్నారు. పోలీస్ స్టేషన్లలో వచ్చే ఫిర్యాదుల ఆధారంగా వెంటనే కేసులు నమోదు చేయాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని డీజీపీ ఆదేశించారు. పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్లలో ఆకస్మిక తనిఖీ చేయాలని చెప్పారు. తాను సైతం త్వరలోనే జిల్లాల వారీగా తనిఖీల చేపడుతానని తెలిపారు. తనతోపాటు పోలీస్ శాఖ ఉన్నతాధికారులు కూడా వివిధ జిల్లాల్లో తనిఖీలు చేపడతారని పేర్కొన్నారు. హిస్టరీ షీట్‌ల సమీక్షించాలని, ఆయుధాల లైసెన్స్‌ల జారీపై జాగ్రత్త వహించాలని, శాంతి భద్రతలు మెరుగైన నిర్వాహణ, ఎస్సీ, ఎస్టీలు, మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. 'నేను సైతం' కార్యక్రమం ద్వారా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పర్యవేక్షించడంతోపాటు రోడ్డు భద్రత ప్రాముఖ్యతను వివరించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ల పనితీరును అంచనా వేసేందుకు నేర సమీక్ష సమావేశాలు నిర్వహించాలని సూచించారు. సీఎం దార్శనికతకు అనుగుణంగా, రాష్ట్రంలో డ్రగ్స్ అక్రమ రవాణాను అరికట్టాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. అవసరమైతే ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలని ప్రతిపాదించారు. సమావేశంలో లా అండ్ ఆర్డర్ అదనపు డీజీపీ మహేశ్ భగవత్, హైదరాబాద్ సీపీ కే శ్రీనివాస్ రెడ్డి, అదనపు డీజీపీలు శిఖా గోయెల్, అభిలాష బిష్త్, వీవీ శ్రీనివాస్ రావు, విజయ్ కుమార్, స్టీఫెన్ రవీంద్ర కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కర్నాటకలో విరిగిపడ్డ కొండచరియలు

## ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం

బెంగళూరు,తెలంగాణ ముచ్చట్లు : కర్నాటకలోని ఉత్తర కన్నడ జిల్లా షిరూర్‌లో మంగళవారం భారీ స్థాయిలో కొండ చరియలు విరిగిపడి ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురితోసహా ఏడుగురు వ్యక్తులు మరణించారు. 66వ నంబర్ జాతీయ రహదారిపై బడ్డీ కొట్టు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న ఒక కుటుంబానికి చెందిన ఐదుగురు సభ్యులు మట్టిపెళ్లల కింద చిక్కుకుని మరణించినట్లు అధికారులు తెలిపారు. కొండ చరియలు విరిగిపడడంతో ఒక గ్యాసు ట్యాంకరు పక్కనే ఉన్న గంగానదిలో పడిపోయింది. ఆ సమయంలో బడ్డీ కొట్టు దగ్గర టీ తాగుతున్న ట్యాంకరు డ్రైవర్, క్లీన్ కూడా మట్టి పెళ్లల కింద చిక్కుకుని మరణించినట్లు అధికారులు తెలిపారు. సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు ఒక పోలీసు అధికారి తెలిపారు. కాగా..కొండ చరియలు విరిగిపడిన ఘటనలో 10 నుంచి 15 మంది గంగావలి నదిలో కొట్టుకుపోవనట్లు తనకు సమాచారం అందిందని కార్వార్ ఎమ్మెల్యే సతీష్ సెయిల్ అసెంబ్లీలో తెలిపారు.

# వినియోగదారులతో సింగరేణిది ప్రత్యేక అనుబంధం

## వారిని భాగస్వాములుగా గుర్తిస్తున్నాం: సిఎండి

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న అనేక పరిశ్రమలకు బొగ్గునందిస్తున్న సింగరేణి సంస్థ తన వినియోగదారుల పట్ల స్నేహపూరితంగా వ్యవహరిస్తుందని సింగరేణి సంస్థ ఛైర్మన్ , ఎండీ ఎన్. బలరామ్ పేర్కొన్నారు. వారిని వినియోగదారులుగా కాకుండా ప్రగతి భాగస్వాములుగా గుర్తిస్తోందని, వారి సౌకర్యం కోసం ఒక ప్రత్యేక సమన్వయ సెల్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో మంగళవారం సాయంత్రం జరిగిన ఈ-వేలం వినియోగ దారులు, వ్యాపారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బొగ్గు వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, సమాచార లోపం లేకుండా ఉండేందుకు ఒక ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేయనున్నామని ప్రకటించారు. దేశంలోని ఏ ఇతర బొగ్గు సంస్థల్లో లేనివిధంగా సింగరేణిలో ఈ-వేలం వినియోగదారులకు అనేక వెసులుబాట్లను కల్పించామన్నారు. కోల్ ఇండియాలో ఈ-వేలం సేల్ ఆర్డర్ కాలపరిమితి కేవలం 45 రోజులు ఉండగా సింగరేణిలో ఇది 90 రోజులుగా ఉందని పేర్కొన్నారు. ఎవరైనా వినియోగదారులు ఈ కాల పరిమితిని ఇంకా పెంచమని సమంజసమైన కారణం చూపితే వారికి మరో 90 రోజుల పాటు సేల్ ఆర్డర్ కాల పరిమితిని పెంచే వెసులుబాటును కలిగిస్తున్నామన్నారు. ఈ సౌకర్యం కోల్ ఇండియాలో లేదని తెలిపారు. ఎవరైనా ఈ-వేలం వినియోదారుడు బొగ్గు తీసుకుంటున్న క్రమంలో సేల్ ఆర్డర్‌ను రద్దు చేసుకోవాలి అనుకుంటే ఆన్‌లైన్ ద్వారా ఆ విషయాన్ని తెలియజేస్తే , రద్దు పక్రియకు అంగీకరించటమే కాక వెంటనే సంబంధిత బొగ్గు డిపాజిట్ ను వెనక్కి చెల్లిస్తామని వెల్లడించారు. సింగరేణి బొగ్గుని వినియోగిస్తున్న సుమారు 80 కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొని పలు సూచనలు చేశారు. సమావేశంలో మార్కెటింగ్ జనరల్ మేనేజర్ జి.దేవేందర్, అడిషనల్ జనరల్ మేనేజర్ ఎన్.వి. రాజశేఖర్ రావు, డిప్యూటీ జనరల్ మేనేజర్ రవివాస్తవ తదితరులు పాల్గొన్నారు.

# గ్యారెంటీ పెన్షన్ స్కీం ( జీ పీ ఎస్ ) అమలు చట్టం నిలిపివేతపై ఏపీటీఎఫ్ -1938 హర్షం

భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : దశాబ్ద కాలం పాటు ఉద్యోగ ఉపాధ్యాయులు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ ( ఓ పి ఎస్ ) పునరుద్ధరించాలని పలుమార్లు పోరాటాలు చేస్తున్నా పెడచెవిన పెట్టిన గత రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకువచ్చిన గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ (జిపిఎస్ ) చట్టం అమలు వెంటనే నిలిపివేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ.నారా చంద్రబాబు నాయుడు గారు ఆదేశించడం పట్ల ఏపీటీఎఫ్- 1938 పశ్చిమగోదావరి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి రమణ, జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ బాబాజీ సాహెబ్ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక చర్య జిపిఎస్ తేది: 20 అక్టోబర్ 2023 నుండి అమలవుతున్నదని ఇప్పుడు రాజపత్రం విడుదల చేయడం పట్ల ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే నిలిపివేయాలని ఆదేశించడాన్ని హర్షిస్తున్నామన్నారు. ఈ నూతన ప్రభుత్వంలో సిపిఎస్ కు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ఉద్యోగ ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్నారని, విద్యారంగ మరియు ఉపాధ్యాయ విద్యా సమస్యలన్నీ పరిష్కారమవుతాయనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



# దాస్తానే కర్బలా

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :షేక్ మదార్ సాహెబ్ మహమ్మద్ ప్రవక్త మనుమలు ఇమామ్ హుస్సేన్, ఇమామ్ హసన్ ల అమరవీరుల స్మారకార్థం మొహర్రం లేదా పీర్ల పండుగను ముస్లిం వర్గాలు జరుపుకుంటాయి. ధర్మ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన వీరులకు ప్రతీకగా హస్తాకృతి కలిగిన రూపాలను తయారు చేసి వాటిని అలంకరించి, ఊరేగించి, పూజించే వాటిని పీర్లు అని పిలుస్తారు. దీని వెనుక కర్బలా విషాద కథ ఉంది.

**కర్బలా విషాదం ఎలా జరిగింది..**

ఇస్లామీయ సంప్రదాయం ప్రకారం ఒక రాజును అందరూ అంగీకరిస్తే, మరొకరు పాలకుడిగా చెప్పుకోలేరు. ఎవరైనా అలా చేస్తే మరణశిక్ష విధిస్తారు. అమీర్ మువావియా తరువాత యాజీద్ ఇబ్న్ ఏ మువావియా ఖలీఫాగా నియమించబడినప్పుడు, నలుగురు వ్యక్తులు అతనికి వ్యతిరేకంగా మాట్లాడారు. వారిలో ఇమామ్ హుస్సేన్ ఒకరు. యాజిద్ ఇస్లాం మతాన్ని అనుసరించాల్సిన బాధ్యతగా లేరు. దీంతో ఇమావ్ు హుస్సేన్ అతన్ని ఖలీఫాగా అంగీకరించడానికి నిరాకరించాడు. ఈ వ్యతిరేకతకు కుఫా ప్రజలు కూడా మద్దతు పలికారు. ముహమ్మద్ ప్రవక్త మనుమడు ఇమామ్ హుస్సేన్ కు కుఫాలోని వేలాది మంది నుండి ఖలీఫాగా నియామకానికి మద్దతుగా లేఖలు వచ్చాయి. ప్రజలు ఆయనకు విధేయతను ప్రతిజ్ఞ చేయడానికి కుఫాకు రావాలి. అనేక లేఖలు అందుకున్న ఇమామ్ హుస్సేన్ పరిస్థితిని అంచనా వేయడానికి తన ప్రతినిధిగా ముస్లిం బిన్ అకీల్ ను కుఫాకు పంపాడు. ముస్లిం బిన్ అఖీల్ కుఫాకు చేరుకుని స్థానికులు ఇమామ్ హుస్సేన్ కు మద్దతు ఇస్తున్నారని తెలుసుకుని ఇమామ్ హుస్సేన్ ను నగరానికి పిలిచే ప్రయత్నం చేశాడు. ఈ నేపథ్యంలో ఇమామ్ హుస్సేన్, ముస్లిం బిన్ అకీల్ పిల్లలతో సహా 82 మంది సహచరులు జిల్-హిజ్జా మూడవ రోజున కుఫాకు బయలుదేరారు. ఇంతలో, పెరుగుతున్న తిరుగుబాటును నియంత్రించడానికి యాజిద్ ఇబ్న్ జియాద్ ను కుఫా గవర్నర్ గా ఎంచుకున్నాడు. ఇబ్న్ జియాద్ కుఫా ప్రజలతో దురుసుగా, చెడుగా ప్రవర్తించడం ప్రారంభించడంతో.. వారు ఇమామ్ హుస్సేన్ కు దూరంగా ఉండటం ప్రారంభించారు. ఈ క్రమంలోనే ముస్లిం బిన్ అకీల్‌ను చంపారు. ఇమామ్ హుస్సేన్ అప్పటికే మక్కా నుంచి 1000 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుఫాకు చేరుకున్నాడు. అతను చంపబడటానికి ముందు, ముస్లిం బిన్ అకీల్ కుఫా ప్రజలను తమలో ఎవరైనా విశ్వాసి ఉంటే, కుఫా ప్రజలు తనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారని ఈ వార్తను ఇమామ్ హుస్సేన్ కు తెలియజేయాలని అభ్యర్థించాడు. ఇమామ్ హుస్సేన్ మక్కాను విడిచిపెట్టినప్పుడు, కుఫా నుండి తిరిగి వస్తున్న కవి ఫరాజ్దక్ సఫాహ్ వద్ద అతన్ని కలుసుకున్నాడు. కుఫా ప్రజలు ఇబ్న్ జియాద్ కు భయపడుతున్నారని ఇమామ్ హుస్సేన్ కు చెప్పాడు. "వారి హృదయాలు నీతో ఉన్నాయి, కాని వారి కత్తులు బానీ ఉమైయా వద్ద ఉన్నాయి" అని చెప్పాడు. ఇమామ్ హుస్సేన్ తన కుటుంబం గురించి ఆందోళన గురయ్యాడు. ఇరాక్ సరిహద్దుల్లోకి ప్రవేశించినప్పుడు బషీర్ బిన్ గాలిబ్ ఇలాంటి సందేశమే ఇచ్చారు. అందువలన, ఇమామ్ హుస్సేన్ బటాన్ అల్-హర్మాకు వచ్చినప్పుడు, అతను ఖైస్ బిన్ మసహర్కు ఒక లేఖ ఇచ్చి కుఫాకు పంపాడు.. దీనిలో అతను కుఫా ప్రజలను సమావేశమై అతని కోసం వేచి ఉండమని సలహా ఇచ్చాడు. అయితే, ఇబ్న్ ఇ జియాద్ ఖైస్ బిన్ మసహర్ ను ఒక ఇంటి పైకప్పు నుండి తోసివేసి చంపడంతో అతని లేఖ కుఫా ప్రజలకు చేరలేదు. ఇమామ్ హుస్సేన్ షకూక్ వద్దకు చేరుకోగానే కుఫా నుంచి మరో వ్యక్తి వచ్చి ముస్లిం బిన్ అకీల్, హానీ బిన్ అర్వాలను హతమార్చినట్లు చెప్పాడు. ఇమామ్ హుస్సేన్ ఈ వ్యక్తి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశాడు. అతను ఖాస్ర్ బనీ అల్-ముకతాల్ లో ఉండి, సాల్బియా తదుపరి ప్రదేశానికి వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. కుతుకుతానా వద్ద తన సహచరులందరినీ కూడగట్టి ముస్లిం బిన్ అకీల్ హత్య గురించి, కుఫా ప్రజల నమ్మకద్రోహం గురించి వారికి చెప్పాడు. కుఫా నుండి రెండు రోజుల ప్రయాణం తరువాత అతను మరియా ప్రదేశానికి చేరుకున్నప్పుడు, అతను ఇబ్న్ ఇ జియాద్ సైన్యాన్ని ఎదుర్కొన్నాడు. దాని కమాండర్ హుర్ ఇమామ్ హుస్సేన్ ను విడిచిపెట్టకుండా నిరోధించడానికి తనకు ఆదేశాలు ఉన్నాయని తెలియజేశాడు. దీనికి హుస్సేన్ సమాధానమిస్తూ కుఫా ప్రజల కోరిక మేరకే తాను అక్కడికి వచ్చానని చెప్పారు. హుస్సేన్ కు పంపిన లేఖల గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు కాబట్టి హర్ ఆశ్చర్యపోయాడు. ఇబ్న్ ఇ జియాద్ నీటి సరఫరాను నిలిపివేసి తనను ఖైదు చేయమని కోరాడని హుర్ ఇమామ్ హుస్సేన్ కు చెప్పాడు. అయితే, తీర్పు దినానికి తాను భయపడుతున్నానని హుర్ చెప్పారు. అందుకే ఇమామ్ హుస్సేన్ ను ఇంటికి రమ్మని కోరాడు. దీని తరువాత ఇమామ్ హుస్సేన్ మరియా నుండి తిరిగి వచ్చాడు. ఇమామ్ హుస్సేన్ యుద్ధాన్ని కోరుకోలేదు, కాబట్టి అతను ఇబ్న్ ఇ జియాద్ సైన్యాలలో ఒకటైన ఉమర్ ఇబ్న్ ఇ సాద్ కు మూడు షరతులు పెట్టాడు. అవి గురించి చెబుతూ.. "నేను ఎక్కడి నుండి వచ్చానో అక్కడికి తిరిగి వెళ్ళనివ్వండి. నేను యాజిద్ తో నా కేసును పరిష్కరించుకోనివ్వండి. నన్ను సరిహద్దులకు వెళ్లనివ్వండి" అని వివరించాడు. ఉమర్ ఇబ్న్ ఎ సాద్ ఈ షరతులతో సంతోషించాడు, కాని ఇబ్న్ ఇ జియాద్ వాటిని అంగీకరించలేదు. ఇమామ్ హుస్సేన్ ను వదిలేస్తే పెద్ద సైన్యంతో తిరిగి వస్తానని షిమర్ ఇబ్న్ ఇ అల్ జవాష్ జియాద్ కు చెప్పి యుద్ధానికి ప్రేరేపించాడు. ఇమామ్ హుస్సేన్ మారియా అసలు పేరు తెలుసుకోవడానికి ప్రయత్నించాడు, దాని పేర్లలో ఒకటి కర్బాలా అని అతను గ్రహించాడు. అతను అక్కడ తన గుడారాన్ని ఏర్పాటు చేసి.. "నేను అమరుడయ్యే ప్రదేశం ఇదే" అని చెప్పాడు.

**కర్బలా యుద్ధం**

10 అక్టోబరు 680 ( ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం 61 ఏ హెచ్ సంవత్సరంలో 10 మొహర్రం ) నాడు రెండవ యాజిద్ 6 వ ఉమయ్యద్ 6 సైన్యం మధ్య జరిగింది . ) మరియు కర్బలా , సవాద్ (నేటి దక్షిణ ఇరాక్ ) వద్ద ఇస్లామిక్ ప్రవక్త ముహమ్మద్ మనవడు హుసేన్ ఇబ్న్ అలీ నేతృత్వంలోని ఒక చిన్న సైన్యం . అతని మరణానికి ముందు, ఉమయ్యద్ ఖలీఫ్ ముఆవియా ( ఆర్ ?661%-%680 ) అతని కుమారుడు యాజిద్‌ను తన వారసుడిగా ప్రతిపాదించాడు. నాల్గవ ఖలీఫ్ అలీ కుమారుడు హుస్సేన్ మరియు జుబైర్ ఇబ్న్ అల్-అవ్వాం కుమారుడు అబ్ద్ అల్లా ఇబ్న్ అల్-జుబైర్‌తో సహా ముహమ్మద్ యొక్క కొన్ని ప్రముఖ సహచరుల కుమారులు యాజిద్ నామినేషన్‌ను వ్యతిరేకించారు . 680లో ముఆవియా మరణించిన తరువాత, యాజిద్ హుస్సేన్ మరియు ఇతర అసమ్మతి దారుల నుండి విధేయతను కోరాడు. హుస్సేన్ విధేయత చూపలేదు మరియు మక్కాకు ప్రయాణించాడు . కుఫా , ఇరాకి కు దండు పట్టణం మరియు అలీ యొక్క ఖలీఫాట్ కేంద్రంగా ఉన్న ప్రజలు సిరియా ఆధారిత ఉమయ్యద్ ఖలీఫాల పట్ల విముఖత కలిగి ఉన్నారు మరియు అలీ ఇంటితో చాలా కాలంగా అనుబంధాన్ని కలిగి ఉన్నారు. వారు హుస్సేన్ ఉమయ్యద్‌లను పడగొట్టాలని ప్రతిపాదించారు. హుసేన్ దాదాపు 70 మందితో కూడిన పరివారంతో కుఫాకు వెళుతుండగా, కుఫా నుండి కొంత దూరంలో ఉన్న 1,000 మంది ఖలీఫా సైన్యం అతని కారవాన్‌ను అడ్డగించింది. అతను అక్టోబరు 2న ఉత్తరం వైపు వెళ్లి కర్బలా మైదానంలో విడిది చేయవలసి వచ్చింది, అక్కడ 4,000 %ళి%ఏ%రి% మంది పెద్ద ఉమయ్యద్ సైన్యం వెంటనే చేరుకుంది. ఉమయ్యద్ గవర్నర్ ఉబైద్ అల్లా ఇబ్న్ జియాద్ తన అధికారానికి లొంగకుండా హుస్సేన్ సురక్షిత మార్గాన్ని నిరాకరించడంతో చర్చలు విఫలమయ్యాయి, ఈ షరతును హుస్సేన్ తిరస్కరించాడు. అక్టోబరు



10న యుద్ధం జరిగింది, ఈ సమయంలో హుస్సేన్ చాలా మంది బంధువులు మరియు సహచరులతో కలిసి చంపబడ్డాడు, అయితే అతని జీవించి ఉన్న కుటుంబ సభ్యులు ఖైదీగా ఉన్నారు. ఈ యుద్ధం రెండవ ఫిత్నా యొక్క ప్రారంభం , ఈ సమయంలో ఇరాకీలు హుస్సేన్ మరణానికి ప్రతీకారంగా రెండు వేర్వేరు ప్రచారాలను నిర్వహించారుబీ మొదటిది తవ్వబిన్ మరియు మరొకటి ముఖ్తార్ అల్-తఖాఫీ మరియు అతని మద్దతుదారులచే.

కర్బలా యుద్ధం దాని స్వంత ఆచారాలు మరియు సామూహిక జ్ఞాపకశక్తితో అలిద్ అనుకూల పార్టీ షియాత్ అలీ యొక్క విశిష్టమైన మతపరమైన శాఖగా అభివృద్ధి చెందింది . ఇది షియా చరిత్ర, సంప్రదాయం మరియు వేదాంతశాస్త్రంలో ప్రధాన స్థానాన్ని కలిగి ఉంది మరియు షియా సాహిత్యంలో తరచుగా వివరించబడింది . షియా కోసం, హుస్సేన్ యొక్క బాధ మరియు మరణం తప్పుకు వ్యతిరేకంగా సరైన పోరాటంలో త్యాగానికి చిహ్నంగా మారింది, మరియు అన్యాయం మరియు అసత్యానికి వ్యతిరేకంగా న్యాయం మరియు నిజం కోసం. ఇది షియా విశ్వాసం యొక్క సభ్యులకు వీరోచిత నిబంధనల జాబితాను కూడా అందిస్తుంది. ఈ యుద్ధం షియా ద్వారా ఇస్లామిక్ నెల ముహర్రంలో వార్షిక పది రోజుల వ్యవధిలో జ్ఞాపకార్థం చేయబడింది , ఇది నెల పదవ రోజున ముగుస్తుంది, దీనిని అషూరా దినం అని పిలుస్తారు . ఈ రోజున, షియా ముస్లింలు సంతాపం వ్యక్తం చేస్తారు, బహిరంగ ఊరేగింపులు నిర్వహిస్తారు, మతపరమైన సమావేశాలను నిర్వహిస్తారు, వారి ఛాతీని కొట్టుకుంటారు మరియు కొన్ని సందర్భాల్లో స్వీయ-ఫ్లాగ్ చేస్తారు . సున్నీ ముస్లింలు కూడా ఈ సంఘటనను ఒక చారిత్రక విషాదంగా భావిస్తారు హుస్సేన్ మరియు అతని సహచరులు సున్నీ మరియు షియా ముస్లింలచే విస్తృతంగా అమరవీరులుగా పరిగణించబడ్డారు.

**-షేక్ బిక్కు సాహెబ్, నేరడ**

# పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటేయండి

## - ఫిరాయింపులను కట్టడి చేయాల్సిందే - సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించండి

## - స్పీకర్‌ను కలిసిన బిఆర్ఎస్ బృందం

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : పార్టీ ఫిరాయింపుదారులపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, పార్టీలో ఎమ్మెల్యేల బృందం స్పీకర్‌ను కలిశారు. ఈ మేరకు స్పీకర్‌కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ..తమ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు పార్టీ మారారని తెలిపారు. స్పీకర్ ఆరు మాసాల్లోపు పార్టీ ఫిరాయింపుల ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. మణిపూర్‌లో ఓ ఎమ్మెల్యేను అలాగే డిస్ క్వాల్గి÷ చేశారని తెలిపారు. అనర్హతపై నిర్ణయాధికారం స్పీకర్‌కే ఉన్నప్పటికీ మూడు నెలల లోపు నిర్ణయం తీసుకోవాలని చెప్పిందని కేటీఆర్ అన్నారు. చేతిలో రాజ్యాంగం పట్టుకుని రాహుల్ గాంధీ ఫోజులు కొడుతూ.. బయట ఫిరాయింపులు ప్రోత్సహిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. హర్యానాలో కాంగ్రెస్ ఎమ్మెల్యే బీజేపీలో చేరితే అక్కడ ఫిరాయింపులపై కాంగ్రెస్ పోరాడుతోందని అన్నారు. గోవాలో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పార్టీ మారబోమని ప్రమాణం చేయించారన్నారు. పార్టీ ఫిరాయింపులు అనైతికమని స్పీకర్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారన్నారు. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని పిటిషన్ ఇచ్చామని కేటీఆర్ తెలిపారు. స్పీకర్ ఆ పది మందిపై అనర్హత వేటు వేస్తారని నమ్మకం ఉందన్నారు. కడియం శ్రీహరి ముందు నుంచే కోవర్ట్‌గా ఉన్నారని అనుమానం ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఓడిపోయిన అభ్యర్థులు కార్యక్రమాలు చేస్తున్నారని.. అధికారులు వారిని స్టేజి మీద కూర్చోబెడుతున్నారని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. పార్టీ ఫిరాయించిన వారిపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌ను కోరారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ... పార్టీ కండువాలు కప్పుకుని ఓడిన అభ్యర్థులు చెక్కులు పంపిణీ చేస్తున్నారన్నారని సబిత అన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు రివ్యూ చేస్తే వచ్చే అధికారులను సస్పెండ్ చేస్తున్నారని తెలిపారు. 'ఇదేనా ప్రజాస్వామ్యం.. పాలన ఎటువైపు పోతుంది' అని ప్రశ్నించారు. ప్రజల పక్షాన పోరాడితే కేసులు పెడుతున్నారని మండిపడ్డారు.



తమ హక్కులను పరిరక్షించాలని స్పీకర్‌ను కోరినట్లు తెలిపారు. భవిష్యత్‌లో ఇలా జరక్కుండా చూడాలని విజ్ఞప్తి చేశామని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ నేత పద్మారావు అన్నారు. ప్రారంభాలకు, చెక్కుల పంపిణీకి ఓడిన అభ్యర్థులను అనుమతి ఇస్తున్నారన్నారు. మరి ఓడిన అభ్యర్థులను అసెంబ్లీలోకి కూడా అనుమతిస్తారా అని స్పీకర్‌ను అడిగినట్లు తెలిపారు. ÷ూగా... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో స్పీకర్‌ను పార్టీ ఎమ్మెల్యేలు కలిసి వినతిపత్రం సమర్పించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో ప్రోటోకాల్ పాటించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు ఎమ్మెల్యేలు వినతి పత్రం ఇచ్చారు.



# అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

## - జిల్లా కలెక్టర్ కు ఏపిజేయూ, ఏపియూడబ్ల్యూజే వినతి

భీమవరం, **తెలంగాణ ముచ్చట్లు** : అర్హత కలిగిన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ నాగరాణి, జాయింట్ కలక్టర్ సి వి ప్రవీణ్ ఆదిత్యలకు సోమవారం ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపిజేయూ) జిల్లా అధ్యక్షుడు బొడ్డు కృష్ణ భగవాన్, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు జక్కంశెట్టి శ్రీనివాస్, ఇతర కార్యవర్గ సభ్యులు వేరు వేరుగా వినతి పత్రాలను అందజేశారు. జిల్లాలో అర్హులైన జర్నలిస్టుల, ఎడిటర్స్ కు అక్రిడిటేషన్ కార్డులతో పాటు ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలన్నారు. విద్యా సంస్థల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీతో పాటు పాఠ్య, నోటు పుస్తకాలు తక్కువ ధరలకు అందించేలా సర్కులర్ ను జారీ చేయాలని, జర్నలిస్టులపై దాడులు జరగకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

బుధవారం 17 -07- 2024

TELANGANA MUCHATLU
తెలంగాణ ముచ్చట్లు
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# మారుమూల గ్రామాలకు సైతం సంచార పశు ఆరోగ్య సేవా వైద్య సేవలను అందించాలి

## -ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





గుడివాడ, తెలంగాణ ముచ్చట్లు : పాడి రైతుల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని,గుడివాడ పురపాల సంఘ ప్రాంగణంలోని సంచార పశు ఆరోగ్య సేవ వాహనాన్ని ఎమ్మెల్యే రాము పరిశీలించారు. వాహనంలో ఉన్న ప్రత్యేకతలను పశుసంవర్ధక శాఖ వైద్యులు వివరించారు. గుడివాడలో ఉండాల్సిన సంచార పశు ఆరోగ్య సేవ వాహనం – 2ను నందివాడ మండలంలో స్టార్టింగ్ పాయింట్ ఏర్పాటు చేస్తున్నారని ఎమ్మెల్యే రాము అధికారులకు తెలిపారు. ప్రాధాన్యత దృష్ట్యా ఒక వాహనాన్ని గుడ్లవల్లేరు మండలంలో స్టార్టింగ్ పాయింట్ ఏర్పాటు చేశామని, నందివాడ మండలంలో పాయింట్ ఏర్పాటు చేస్తే అనేకమంది రైతు పాడి రైతులకు వైద్య సేవలను సకాలంలో అందించలేమని అధికారులు తెలిపారు. వైద్యుల వినతితో పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ అమరేంద్ర కుమార్ తో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే రాము గుడివాడలో స్టార్టింగ్ పాయింట్ ఏర్పాటు చెస్తామన్నారు. నిర్లక్ష్యానికి తావు లేకుండా పాడి రైతులకు సంచార పశు ఆరోగ్య వాహన సేవలు అందించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ,గుడివాడలో వాహన స్టార్టింగ్ పాయింట్ ఏర్పాటు చేస్తే నందివాడ మండలంతో పాటుగా, గుడివాడ మరియు రూరల్ ప్రాంత పాడి రైతులకు కూడా అందుబాటులో ఉంటుందని,రైతులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో వాహన సేవలు అందేలా చర్యలు తీసుకున్నాము అన్నారు. పాడి రైతుల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని,గుడివాడ నియోజకవర్గంలో పాడి రైతుల శ్రేయస్సుకు కృషి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పశుసంవర్ధక శాఖ ఏడి నరసింహారావు, పశుసంవర్ధక శాఖ వైద్యులు డాక్టర్ హెచ్ జయంత్, డాక్టర్ లత శ్రీ, మున్సిపల్ కమిషనర్ సుబ్రహ్మణ్యం పలువురు పాడి రైతులు పాల్గొన్నారు.

# గుడివాడలో వైకాపా కార్యాలయం ఖాళీ

## -గుడివాడలోని శరత్ థియేటర్ లో టీ పార్టీకి హాజరైన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





గుడివాడ, తెలంగాణ ముచ్చట్లు : గత ఐదేళ్లుగా అధికారాన్ని అడ్డు పెట్టుకుని శరత్ థియేటర్ ను ఆక్రమించుకుని వైకాపా కార్యాలయం ఏర్పాటు చేసుకున్నారని, కూటమి ప్రభుత్వం రాగానే శరత్ టాకీస్ ను స్వాదీనం చేసుకున్నామని యజమాన్యం యాజమాన్యం తెలిపింది శరత్ టాకీస్ యాజమాన్యంలో ఒకరైన మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే రాము టిడిపి నేతలు టీ పార్టీ కి హాజరయ్యారు.థియేటర్లో వైకాపా ఫ్లెక్సీలు కొడాలి నాని ఫోటోలను థియేటర్ యజమాన్యం తొలగించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ,తమకు జరిగిన అన్యాయంపై థియేటర్ హక్కుదారులు నన్ను కలిశారని,గుడివాడ నడిబొడ్డులో ఇన్నాళ్ళు అరాచకానికి అడ్డాగా వైకాపా కార్యాలయం నిలిచిందని,ఇక్కడకు రావాలంటే ప్రజలు భయపడే పరిస్థితి ఉండేది ఆఖరుకు ముగ్గురు హక్కుదారులు థియేటర్ కు వస్తే బెదిరింపులు ఎదుర్కొనే పరిస్థితి వచ్చేదని పెర్కొన్నారు. గుడివాడ వ్యాప్తంగా కొడాలి నాని అనుచరులు పేద, మధ్యతరగతి వర్గాల ఆస్తులను కబ్జా చేశారని,వారందరికీ కూడా న్యాయం చేస్తామని తెలిపారు.తాము అధికారంలోకి వచ్చిన 24 గంటల్లోనే కొడాలి నాని కబ్జాలో ఉన్న తొమ్మిది ఎకరాల స్థలాన్ని హక్కు దారులకు అప్పగించాము అన్నారు.టిడిపి ప్రజల తరపున పనిచేస్తుందని ప్రజల డబ్బు కోసం ఆశపడే వాళ్లెవరు టిడిపిలో లేరు అన్నారు.గుడివాడలో ప్రజలకు జరిగిన అన్యాయలపై పోరాడుతాను అన్నారు.గుడివాడలో అరాచకాలు రూపుమాపి ప్రజల ఊరుగా మారుస్తానని,ధర్మం వైపు మేమంత ఉంటాం ప్రజల సొమ్ము మాకు అవసరం లేదు అన్నారు.థియేటర్ వాటాదారుడు యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ,ఏళ్ల తర్వాత నా ఆస్తిని చూసుకునేందుకు వచ్చానని,75% వాటా ఉన్న తాము తమ కష్టాన్ని ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయమని కోరాము అన్నారు.మా భాగస్వామ్యులం హక్కుగా మా ఆస్తిని పరిరక్షించుకుంటామని, గుడివాడలో కొందరు శవ రాజకీయాలకు తెరలేపుతున్నారని వారి మూర?త్వాన్ని ప్రజల అసహ్యంచుకుంటున్నారని తెలిపారు.తమ విజ్ఞప్తి మేరకు టీ పార్టీకి వచ్చిన ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,నాలుగు వాటల్లో మాకు మూడు వంతుల వాట ఉన్న వారిని బెదిరిస్తూ కేవలం ఒక వంతు వాటాతో ఇన్నాళ్లు శరత్ థియేటర్ ను ఆక్రమించుకున్నారని, కేవలం థియేటర్ యజమానుల హక్కును వారికి కల్పించేందుకే మేము వచ్చామని తెలిపారు. కన్ను మిన్ను కానకుండా మాట్లాడి ఇప్పుడు పారిపోయాడను,ఆయనను నమ్ముకున్న వారు రోడ్డున పడ్డారని తెలిపారు.

# అడుగుకోమడుగు.. గజానికో గోయ్యి ఇది ఆర్ అండ్ బి రహదార్ల దుస్థితి

## -ప్రమాదపు టంచున వాహనదారులు



ముదినేపల్లి, తెలంగాణ ముచ్చట్లు : ప్రధాన రహదారుల్లో పెద్ద గుంతలు ఏర్పడి మార్జిన్లు కోతకు గురయ్యాయి. ఇది ముదినేపల్లి మండలం వడాలి , చిగురుకోట , సింగరాయపాలెం , కోరుకొల్లు రోడ్డు , గుడ్లవల్లేరు ఆర్ అండ్ బి రహదారుల దుస్థితి. వర్షాలకు ఇవి తటాకాలను తలపిస్తున్నాయి. ఎక్కడ గొయ్యి ఉందో తెలియక వాహనదారులు బైకులు పల్టీలు కొడుతున్నాయి. రహదారుల్లో వెళ్లే వాహనాలు టైర్ల కింద రాళ్లు స్లిప్పయి పాదచారులను గాయపరుస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో కొన్నిసార్లు చేస్తున్న తాత్కాలిక మరమ్మత్తులు తూతూ మంత్రంగా ఉన్నాయి. ఇంత ప్రమాద పరిస్థితులు నెలకొన్న సంబంధితశాఖ ఏమాత్రం పట్టించుకోవడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు కన్నెత్తి చూడకపోవడంతో ఈ రహదారులపై ప్రయాణం నరకప్రాయంగా ఉందని , జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పటిష్టంగా రహదారులకు ప్రస్తుతం మరమ్మతులైన చేపట్టాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

# టిడ్కో గృహ సముదాయాన్ని మహా నగరంగా మార్చడానికి కృషి చేస్తాను

## - త్వరితగతిన అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతాము
## - గృహ యజమానులు అందరూ ఇళ్లలో చేరండి
## - నిరంతరం మీ సేవకుడిగా పని చేస్తాను
## - కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి వెల్లడి









కావలి, తెలంగాణ ముచ్చట్లు : జులై 16 : టిడ్కో గృహ సముదాయాన్ని మహా నగరంగా మార్చడానికి కృషి చేస్తానని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) గారు తెలిపారు. కావలి పట్టణం మద్దూరుపాడులో నిర్మించిన టిడ్కో ఇళ్లను కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి గారు మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. పలు ఇళ్లలోకి వెళ్లి అక్కడ నివసిస్తున్న వారి నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. ఇల్లు, పార్కు, నీటి ట్యాంక్, రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించారు.. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని టిడ్కో యజమానుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు.. సమస్యల పరిష్కారం కొరకు అధికారులు పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నారని, పనులు త్వరితగతిన పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడ్కో ఇళ్ల ఆవరణలో నీటి సమస్య తీవ్రంగా ఉన్నదని, ఇకపై పుష్కలంగా నీరు అందిస్తామని తెలిపారు.. నెల లోపు కరెంట్ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని తెలిపారు.. పాములు సంచారం లేకుండా ఆవరణ పరిశుభ్రంగా ఉంచుతామని అన్నారు.. పార్కులలో మొక్కలు నాటుకొని సంరక్షించాలని, ఆర్గానిక్ కూరగాయలు పండించుకోవచ్చని, పార్కును కూడా పరిశుభ్రంగా ఉంచుకోవచ్చని అన్నారు.. టిడ్కో యజమానులు ఒక అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అందరి ఓటరు కార్డులు, రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు టిడ్కో ప్రాంతానికే మార్చుకోవాలని అన్నారు. తద్వారా రేషన్ మీ ప్రాంతంలోనే తీసుకోవచ్చని, ఓట్లన్నీ ఒకే చోట ఉండటంతో నాయకులతో అభివృద్ధి పనులు చేయించుకోవచ్చని తెలిపారు.. కావలి పట్టణానికి అమృత్ పథకం ద్వారా రావలసిన నీటిని5 సంవత్సరాలుగా రానీయకుండా, కావలి ప్రజల దాహార్తిని తీర్చని కావలి కాలకేయుడు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి అని విమర్శించారు.. అభివృద్ధి చేసే చంద్రబాబు గారు ప్రజలకు అండగా ఉన్నారని ఒక సంవత్సరం లోపు అమృత్ పథకం ద్వారా నీటిని కావలి ప్రజలకు అందజేస్తానని అన్నారు.. గృహ యజమానులు అందరూ ఇళ్లలో చేరాలని, ఇళ్లలో చేరిన వారికి ప్రభుత్వం ఏదైనా లబ్ధి చేకూర్చవచ్చని, అది వృధా కాకుండా ఉండటం కోసం తప్పక లబ్ధిదారులు ఇళ్లలో చేరవలసిన అవసరం ఉందన్నారు.. సాంకేతిక కారణాలతో లోన్లు రాని వారికి వచ్చేలా కృషి చేస్తానని, మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు.. అందరి సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేస్తానని, నిరంతరం ప్రజలకు సేవకుడిగా పనిచేస్తానని తెలిపారు.. టిడ్కో ఆవరణలో ఎలాంటి సమస్య వచ్చిన పార్టీ తరపున పరిష్కరించడానికి కావలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు ను ఇంచార్జి గా నియమిస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు..ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో వికే శీనా నాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, విద్యుత్ శాఖ ఈఈ బెనర్జీ, టిడ్కో ఈఈ ఉమా శంకర్ శాస్త్రి, టీడీపీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, లీగల్ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబు రావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్, జనసేన పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విఠల్, 1వ వార్డు నాయకులు కొండా వెంకట్రావు, పిలిమిట టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సినిమా న్యూస్



# దసరా కాంబో జాన్విని మెప్పించారా..?





బాలీవుడ్ గ్లామరస్ బ్యూటీ జాన్వి కపూర్ ఇటీవల కాలంలో టాలీవుడ్ పై ఎక్కువగా ఫోకస్ చేస్తున్న విషయం తెలిసిందే. ఒక వైపు బాలీవుడ్‌లో సినిమాలు చేస్తూనే మరోవైపు ఆమె తెలుగులో అగ్ర హీరోలతో అవకాశాలు అందుకునే ప్రయత్నం చేస్తుంది. ఇప్పటికే దేవర సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. కొరటాల శివ జూనియర్ ఎన్టీఆర్ కాంబినేషన్లో రాబోతున్న ఈ బిగ్ బడ్జెట్ పాన్ ఇండియా మూవీపై అంచనాలు మామూలుగా లేవు. ఇది తనకు పర్ఫెక్ట్ టాలీవుడ్ డెబ్యూ అని ఆమె ఇంటర్వ్యూలలో కూడా తెలియజేసింది. ఇక మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్, బుచ్చిబాబు కాంబినేషన్లో రాబోతున్న సినిమాలో కూడా అవకాశం దక్కించుకుంది. ఇందులో కూడా ఆమె చాలా డిఫరెంట్ పాత్రలో కనిపించబోతోంది. అయితే ఇప్పుడు టాలీవుడ్ కు చెందిన మరొక ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. దేవర సినిమా 300 కోట్లకు పైగా భారీ బడ్జెట్లో రూపొందుతుండగా రామ్ చరణ్ తదుపరి ప్రాజెక్టు కూడా అదే రేంజ్ లో రూపొందుతోంది. అయితే ఇంత పెద్ద ప్రాజెక్టులలో అవకాశం దక్కించుకున్న తర్వాత అమ్మడు ఆ తరువాత అంతకుమించి అనేలా మరో ప్రాజెక్టును సెలెక్ట్ చేసుకుంటుందేమో అని అందరూ అనుకున్నారు. కానీ ఊహించిన విధంగా ఈ బ్యూటీ అంతకంటే తక్కువ బడ్జెట్ లో ఆఫర్స్ వస్తున్నా కూడా ఓకే చెబుతోందట. ఇక 150 కోట్ల బడ్జెట్ లో రాబోయే నాని సినిమాలో నటించేందుకు ఒప్పుకున్నట్లుగా టాక్ వస్తోంది. దసరా సినిమాతో సక్సెస్ అందుకున్న తర్వాత మళ్లీ అదే కాంబినేషన్లో శ్రీకాంత్ ఓదెలా దర్శకత్వంలో నాని సినిమా చేసేందుకు ఒప్పుకున్నాడు. ఇక ఈ సినిమాలో హీరోయిన్ గా జాన్వీ కపూర్ తో సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తోంది. మొదట ఈ ప్రాజెక్టులో కోసం కొంతమంది స్టార్ హీరోయిన్స్ ను అనుకున్నప్పటికీ మళ్లీ ఫైనల్ గా జాన్వీ పైనే ఫోకస్ పెంచారు. ఇక డేట్స్ విషయంలో కాస్త కన్ఫ్యూజన్ ఉన్నప్పటికీ మళ్లీ ఆ తర్వాత అమ్మడు ఆలోచించుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ టాక్ ఇండస్ట్రీలో వైరల్ గా మారింది. నిజంగానే దసరా కాంబినేషన్ జాన్వీ ని మెప్పించారా లేదా అనేది తెలియాలి అంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే. ఇక జాన్వీకి టాలీవుడ్ లోనే కాకుండా కోలీవుడ్ నుంచి కూడా మంచి ఆఫర్లు వస్తున్నాయి. అయితే బ్యూటీ ఇప్పుడు మాత్రం మంచి కంటెంట్ ఉన్న క్యారెక్టర్స్ చేయాలని అనుకుంటోంది. రెమ్యునరేషన్ 3 నుంచి 4 కోట్ల మధ్యలో ఆఫర్ చేస్తున్నా తొందర పడడం లేదట. మినిమం సక్సెస్ లు అందుకొని తన రేంజ్ ను పెంచుకోవాలని అనుకుంటుంది. అందుకే బాలీవుడ్ లోనే కాకుండా టాలీవుడ్ లో కూడా స్టార్ హీరోయిన్ గా క్రేజ్ అందుకునే దిశగా అడుగులు వేస్తోంది.

# శ్రద్ధ మిర్రర్ సెల్ఫీ సూపర్




2008 సంవత్సరంలో సిద్దు ఫ్రమ్ సికాకులం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రద్ధా దాస్ అప్పటి నుంచి ఇప్పటి వరకు ఇండస్ట్రీలో కొనసాగుతూనే ఉంది. దాదాపు 15 ఏళ్లుగా ఇండస్ట్రీలో ఈ అమ్మడు సాగించిన జర్నీ ఎంతో మందికి ఆదర్శంగా చెప్పుకోవచ్చు. ఆఫర్లు రావడం లేదని, వచ్చిన ఆఫర్లు సక్సెస్ అవ్వలేదని చింతించకుండా శ్రద్ధ దాస్ తన పని తాను చేసుకుంటూ వెళ్తుంది. కేవలం తెలుగు సినిమాల్లో మాత్రమే కాకుండా మలయాళం, హిందీ, బెంగాలీ మరియు కన్నడ సినిమాల్లో నటించిన ఈ అమ్మడు వెబ్ సిరీస్ లు కూడా చేయడం ద్వారా మరింత గుర్తింపు దక్కించుకుంది. స్టార్ హీరోలతో సినిమాలు చేసే అవకాశం రాని హీరోయిన్స్ ఎక్కువ కాలం ఇండస్ట్రీలో మనుగడ సాగించడం కష్టం. అయితే ఆ విషయంలో శ్రద్ధా దాస్ కి మినహాయింపు ఇవ్వొచ్చు. ఎంపిక చేసుకునే పాత్రలు మరియు ప్రత్యేక పాటల వల్ల ఇన్నాళ్లు అయినా ఇండస్ట్రీలో కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసే అందాల ఆరబోత ఫోటోలు మరియు వీడియో లు రెగ్యులర్ గా వైరల్ అవుతూ ఉంటాయి. ప్రస్తుతం నెట్టింట ఈ అమ్మడు షేర్ చేసిన సెల్ఫీ లు వైరల్ అవుతున్నాయి. మిర్రర్ సెల్ఫీలు చాలా ప్రత్యేకంగా ఉంటాయి, బాగుంటాయి అంటూ తన ఇన్‌స్టా లో షేర్ చేసింది. విభిన్న రకాల మిర్రర్ సెల్ఫీలను షేర్ చేయడం ద్వారా మరోసారి తన అందాల ఆరబోతతో కుర్రకారును ఉక్కిరి బిక్కిరి చేసింది. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం అయినా ఇండస్ట్రీ లో మాత్రం రావాల్సినంత గుర్తింపు, స్టార్ డమ్ రాలేదు అనేది ఫ్యాన్స్ మాట.

# 'ఆ ఛానెల్ తో సమస్య ఉంది.. అందుకే బయటకు వచ్చా'



నిన్నే పెళ్ళాడుతా, అత్తారింట్లో అక్కాచెల్లెలు, త్రినయని వంటి పలు సీరియల్స్ తో బుల్లితెర ప్రేక్షకులను ఓ రేంజ్ లో అలరించింది తెలుగమ్మాయి శ్రీ సత్య. కొన్ని షార్ట్ ఫిల్మ్స్ లో కూడా నటించి మెప్పించింది. అయితే బిగ్ బాస్ షోతో తెలుగు ప్రజలకు మరింత చేరువైంది. సీజన్ 6లో కంటెస్టెంట్ గా అడుగుపెట్టిన ఆమె.. తన అందం, ఆటతీరుతో సుమారు 103 రోజులపాటు హౌస్ లోనే గడిపింది. ఆ సమయంలో బాగానే ట్రెండ్ అయింది. అయితే బిగ్ బాస్ హౌస్ నుంచి బయటకు వచ్చాక మంచి అవకాశాలు అందుకుంటుందని అంతా అనుకున్నారు. కానీ అలా ఏం జరగలేదు. ప్రస్తుతం టీవీ షోస్ తో బిజీగా గడుపుతోంది. బిగ్ బాస్ మరో కంటెస్టెంట్ మొహబూబ్ తో కలిసి ప్రైవేట్ ఆల్బమ్ చేస్తోంది. వాటి ద్వారా మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. ఇటీవల స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ టిల్లు స్క్వేర్ మూవీలో చిన్న పాత్రలో మెరిసింది. తక్కువ సేపే స్క్రీన్ పై కనిపించినా ఆకట్టుకుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రీ సత్య.. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ కెరీర్ కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది. తాను టిల్లు స్క్వేర్ సినిమాలో ఎక్కువ సీన్స్ షూటింగ్ లో పాల్గొన్నానని తెలిపింది. కానీ మూవీ రిలీజయ్యే సరికి కాసేపే కనిపించానని, సినిమా నిడివి ఎక్కువ అవ్వడం వల్ల సీన్స్ కట్ చేశారని చెప్పింది. గతంలో అవకాశాల కోసం వెళ్తే.. ముఖం చిన్నదిగా కనిపిస్తోందని అనేవారని వెల్లడించింది. "అందుకే ఆ సమస్యను ఎలా సరిదిద్దాలని ఆలోచిస్తుండగా లిప్ ఫిల్లర్స్ చేయిస్తే బాగుంటుందని తెలిసింది. మూడు నాలుగు నెలల కోసం లిప్ ఫిల్లర్స్ చేయించాను. అయితే ఇప్పుడు చాలామంది ముఖం పెద్దగా కనిపించి హీరోయిన్ లా ఉన్నానని అంటున్నారు.లుక్ బాగుందని చెబుతున్నారు" అని తెలిపింది. తాను వారానికి ఆరు లక్షలు సంపాదిస్తున్నానని వచ్చిన వార్తలపై స్పందించింది. "కొంత మంది నేను వారానికి ఆరు లక్షలు సంపాదిస్తున్నానని అంటున్నారు. వాటిని నేనేం పట్టించుకోను. వారానికి ఆరు లక్షలు సంపాదిస్తే.. నెలకు ఎంత అవుతుంది.. అంత వస్తే కనీసం కారు అయినా కొనుక్కుంటా.. ఇప్పటి వరకు నాకు ఓన్ కారు లేదు. ఢీ ప్రొడక్షన్ టీమ్ తో సమస్యల వల్ల షో నుంచి వైదొలగలేదు., ఆశించిన రేటింగ్స్ రాకపోవడం వల్ల ఆ షోను వదిలేశాను. ఆ ఛానెల్ నుంచి సమస్య ఉంది" అని తెలిపింది.

# కొత్తగా పెళ్లైంది అప్పుడే పనేంటి?



బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా ఇటీవలే ధాంపత్య జీవితంలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ప్రేమించిన జహీర్ ఇక్బాల్ ని పెళ్లి చేసుకుని కోడలిగా అత్తారింట్లో కాలు పెట్టింది. ఎలాంటి వివాదాలు..విమర్శలకు తావు ఇవ్వకుండా ఇరువురు పెద్దల్ని ఒప్పించి వాళ్ల సమక్షంలోనే వైభవంగా పెళ్లి చేసుకోవడం అందర్నీ ఎంతో ఆకట్టుకుంది. ఆ జంట ధాంపత్య జీవితం సంతోషంగా సాగిపోవాలని అభిమానులంతా సోషల్ మీడియా వేదికగా కోరుకున్నారు. అయితే సోనాక్షి పెళ్లి చేసుకున్నా వెంటనే మళ్లీ వృత్తిలో బిజీ అయింది. ఎంచక్కా హనీమూన్ కి చెక్కేస్తుందని అంతా అనుకున్నారు. కానీ ఆమె మాత్రం ఆ జోలికి వెళ్లకుండా నటిగా బిజీ అయింది. పెళ్లి చేసుకుని రెండు రోజులు గ్యాప్ తీసుకుని యధావిధిగా షూటింగ్ లకు హాజరవ్వడం మొదలు పెట్టింది. దీంతో నెటి జనులు ఆమెని విమర్శించారు. పెళ్లి చేసుకుని ఇలా వెంటనే షూటింగ్ లకు వెళ్లాలా? కొన్ని రోజులు ధాంపత్య జీవితాన్ని ఆస్వాదించొచ్చు కదా? అని ఉచిత సలహాలు ఇచ్చారు. %-%అయితే వీటిపై సోనాక్షి సిన్హా ధీటుగా సమాధానం ఇచ్చింది.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com